RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :306 మంగళవారం, మార్చి 03, 2026, పేజీలు -20 వెల :5/-

# ఇగోలు పక్కన పెట్టి పనిచేయండి



ఒక్కొక్కరు మరో పదిమంది లీడర్లను తయారు చేయాలి

మార్స్ ఆర్ట్స్ రూపంలో క్లాస్ చెప్పిన రాహుల్ గాంధీ

రాహుల్‌ను ప్రత్యేకంగా కలిసిన సీతక్క

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇగోల కంటే పార్టీ ముఖ్యమని స్పష్టం రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు.. మరో పదిమందిని తయారు చేయాలని, పని చేస్తున్న వారిని గుర్తించాలని రాహుల్ గాంధీ 2

# మోదీ దుర్మార్గాల పై యుద్ధం చేయాలి



- బయటపడుతున్న మోడీ దుర్మార్గ చర్యలు
- ఇరాన్ లాంటి దుస్థితి భారత్‌కు రాకూడదు
- మోడీ తీరుతో ప్రమాదంలో దేశ పరిస్థితి
- వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్
- శంషాబాద్‌లో రాహుల్‌కు స్వాగతం పలికిన రేవంత్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో పీఏసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు.ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్దానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇరాన్ లాంటి పరిస్థితులు దేశానికి రాకుండా ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వ చర్యల వల్ల ఇండియాలో యుద్ధం వచ్చే పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో-అమెరికన్ ట్రేడ్ డీల్‌తో ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. -మిగతా2లో

# వేయికోట్లు వసూలుకు వచ్చారా

## రాహుల్ రాక పై కెటిఆర్ ఎద్దేవా



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆసక్తికర పోస్టు చేశారు.గాంధీ కుటుంబానికి రూ. 1000 కోట్లు ఇస్తానని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్ పోస్టు ప్రాధాన్యం సంతరించుకుంది. ఎక్స్‌లో కేటీఆర్ ఏమన్నారంటే.. -మిగతా2లో

# మూసీపై బిఆర్ఎస్, బిజెపిల గోల

గుజరాత్ వెళ్లి వివరాలు తెలుసుకోవాలి

మండిపడ్డ మంత్రి వాకిటి శ్రీహరి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్ నగరంలో మూసీ ప్రక్షాళన చేసి గోదావరి నీటిని తెచ్చి కలపాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే భాజపా, భారాసలు అడ్డుపడుతున్నాయని మంత్రి వాకిటి శ్రీహరి విమర్శించారు. మూసీ ప్రక్షాళనతో నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సబర్మతి నది ప్రక్షాళనకు, మూసీ ప్రక్షాళనతో సంబంధం లేదని -మిగతా2లో

# వారికి ఇష్టం లేకపోతే రంగులు చల్లొద్దు



- -ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్న సీపీ
- -రంజాన్ ప్రార్థనలకు ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశాలు
- -బలవంతంగా రంగులు పూయడంపై నిషేధం
- -రేపు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మద్యం బంద్
- -న్యూసెన్స్ చేసే వారిపై షీ టీమ్స్ ప్రత్యేక నిఘా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లో హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని నగర పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ హెచ్చరించారు. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. 2

# దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

## క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇరాన్-ఇజ్రాయెల్ మద్య భీకర యుద్ధ జరుగుతోంది. పశ్చిమ ఆసియా దేశాల్లోనెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని మూసేశాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. గత ఐదు రోజుల క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. -మిగతా2లో

# బాన్సువాడ ఘటన దురదృష్టకరం



హిందువులంతా ఐక్యంగా పోరాడాలి -హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు -ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు -కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని -మిగతా2లో

# ఎల్బీనగర్ ఫ్లైఓవర్‌పై కారు బీభత్సం.. డీసీఎంను ఢీకొట్టడంతో మంటలు



- -మద్యం మత్తులో కారును అతివేగంగా నడిపిన యువకులు
- -ముందు వెళుతున్న డీసీఎంను ఢీకొట్టి డివైడర్ ను తాకిన కారు
- -కారు పూర్తిగా దగ్ధం.. ప్రమాదం నుంచి బయటపడ్డ యువకులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ సాగర్ రింగ్ రోడ్డు ఫ్లైఓవర్ పై ఈ రోజు తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు మితిమీరిన వేగంతో కారును నడుపుతూ, అదుపుతప్పి ముందు వెళ్తున్న డీసీఎం వ్యాన్ ను ఢీకొట్టారు. ఈ ధాటికి కారు ఫ్లైఓవర్ -మిగతా2లో



# ఈ యుద్ధం మరో నాలుగైదు వారాలు జరగొచ్చు

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇరాన్‌తో యుద్ధం మరో నాలుగు, ఐదు వారాలు జరగొచ్చని, ఆ యుద్ధం ముగిసేలోపు మరింత మంది ఎక్కువ అమెరికా సైనికులు మృతి చెందే అవకాశం ఉందని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మరికొద్ది రోజుల పాటు పూర్తి స్థాయిలో -మిగతా2లో

# వరంగల్‌లో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు



2

ధర్మసాగర్ మండలంలో 30 ఎకరాల కుడా భూమిని గుర్తించిన అధికారులు

సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారని వెల్లడించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ 2025లో భాగంగా క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి

2036 ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు



# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై వాదనలు

## విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ రిపోర్ట్ ను రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. కేసీఆర్, హరీశ్ రావు,ఎస్కే జోషి, ఐఏఎస్ -మిగతా2లో

## వేయికోట్లు వసూలుకు వచ్చారా

**-మొదటిపేజీ తరువాయి:** గాంధీ కుటుంబానికి రూ.1000 కోట్లు ఇస్తానని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్ పోస్టు ప్రాధాన్యం సంతరించుకుంది. ఎక్స్‌లో కేటీఆర్ ఏమన్నారంటే.. 'హలో రాహుల్‌గాంధీ.. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఏటీఎం అయిన తెలంగాణకు స్వాగతం' అంటూ వెల్‌కమ్ చెప్పారు. 'మీరిప్పుడు సీఎం దగ్గర రూ.1000 కోట్లు వసూలు చేసుకోవడానికి వచ్చారా..?' అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. 'పనిలోపనిగా మీరు 100 రోజుల్లో అమలుచేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 ఇతర వాగ్దానాల పురోగతిని సమీక్షించడం పై కూడా కొంచెం శ్రద్ధ పెట్టండి' అని సూచించారు.

## వారికి ఇష్టం లేకపోతే రంగులు చల్లొద్దు

**-మొదటిపేజీ తరువాయి:** ఆయన.. పండుగ నేపథ్యంలో నగరంలో పలు ఆంక్షలు విధించారు. ఎవరికైనా ఇష్టం లేకపోతే, లేని వారిపై బలవంతంగా రంగులు చల్లడం, పాదచారులు, వాహనాలపై రంగులు లేదా రంగు నీళ్లు చల్లడం నిషేధమని స్పష్టం చేశారు. ప్రస్తుతం రంజాన్ మాసం కొనసాగుతున్నందున ముస్లింల ప్రార్థనలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రత ఏర్పాటు చేయాలని, పీస్ కమిటీలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నగరవ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్, బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఆకతాయిలపై షీ టీమ్స్ ప్రత్యేక నిఘా ఉంచుతాయని తెలిపారు. హోలీ వేడుకల్లో డీజేలకు అనుమతి లేదని, రసాయన రంగులకు బదులుగా సహజ రంగులు వాడాలని సీపీ సూచించారు. యువకులు రోడ్లపై గుంపులుగా తిరుగుతూ న్యూసెన్స్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలు, బార్లు, కల్లు కాంపౌండ్లు మూసివేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని, ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎల్బీనగర్ ఫ్లైఓవర్‌పై కారు బీభత్సం.. డీసీఎంను ఢీకొట్టడంతో మంటలు

**-మొదటిపేజీ తరువాయి:** హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ సాగర్ రింగ్ రోడ్డు ఫ్లైఓవర్ పై ఈ రోజు తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు మితిమీరిన వేగంతో కారును నడుపుతూ, అదుపుతప్పి ముందు వెళ్తున్న డీసీఎం వ్యాన్ ను ఢీకొట్టారు. ఈ ధాటికి కారు ఫ్లైఓవర్ డివైడర్‌ను తాకడంతో నిప్పురవ్వలు చెలరేగి కారు మొత్తం మంటల్లో చిక్కుకుంది.

**ఫైరింజన్ వచ్చే లోపే..**

ప్రమాద తీవ్రతకు కారు ఇంజిన్ భాగంలో మంటలు వేగంగా వ్యాపించాయి. స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేలోపే కారు పూర్తిగా కాలిపోయింది. అదృష్టవశాత్తూ కారులోని యువకులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నప్పటికీ తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనతో ఫ్లైఓవర్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మద్యం మత్తులో కారును మితిమీరిన వేగంతో నడపడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వరంగల్‌లో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణను దేశ క్రీడా రాజధానిగా మార్చాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా వరంగల్ క్రికెట్ అభిమానుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చేందుకు అడుగులు ముందుకు వేస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. సీఎం రేవంత్ రెడ్డి దీనిపై సానుకూలంగా స్పందించినట్లు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇటీవల కడియం శ్రీహరి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి, జిల్లాలో క్రికెట్ స్టేడియం ఆవశ్యకతను వివరించారు. యువత ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకున్న సీఎం, వెంటనే అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు స్టేడియం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించారు. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల శివారులో 163వ నంబర్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్న కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా)కు చెందిన 30 ఎకరాల భూమిని దీనికోసం ప్రతిపాదించారు. ఈ వివరాలతో కూడిన ఫైల్‌ను రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్‌కు అందజేశారు.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై వాదనలు

**-మొదటిపేజీ తరువాయి:** ఈ రిపోర్ట్ ను రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. కేసీఆర్, హరీశ్ రావు, ఎస్కే జోషి, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన ఈ పిటిషన్లపై ఇవాళ ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తరఫున నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేసీఆర్ తరుపున లాయర్లు వాదనలు వినిపించారు. సాక్షులు ఎవరైనా పిటిషనర్ కు వ్యతిరేకంగా స్టేట్మెంట్ ఇస్తే అప్పుడు నోటీస్ జారీ చేసి వారి వాదన వినాలని చట్టం చెబుతుందని కేసీఆర్ తరఫు న్యాయవాది వెల్లడించారు. నివేదికలో తీవ్ర ఆరోపణలు చేయడం , పిటిషనర్ పరువు, కీర్తికి నష్టం కలిగేలా చేయడం సరైంది కాదని హైకోర్టుకు తెలిపారు. దే సమయంలో ప్రభుత్వ తరఫు న్యాయవాదులు కూడా పలు అంశాలను ప్రస్తావించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో ఏం జరిగిందో తెలుసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది. కేసీఆర్, హరీశ్ రావుకు విచారణ కమిషన్ తగిన అవకాశం ఇచ్చింది. తన విధులు నిర్వహించడం లో స్మిత సబర్వాల్ విఫలం అయ్యారని నివేదిక లో ఉంది' అని ప్రభుత్వం తరఫు లాయర్లు హైకోర్టు ధర్మాసనంకు తెలియజేశారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నం 2.15 కి వాయిదా వేసింది.

# మోదీ దుర్మార్గాల పై యుద్ధం చేయాలి

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణలో పార్టీ.. ప్రభుత్వం కలిసి మంచిగా పనిచేస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు. సామాజిక అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టాలని పార్టీ సీనియర్ నేత వీహెచ్ కోరగా.. అందుకు రాహుల్ సమ్మతి తెలిపారు. సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల పీఏసీ సభ్యులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్, వైఎస్ షర్మిల తదితరులు హాజరయ్యారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్.. ఎస్‌ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి అనంతగిరి హరితా రిసార్ట్స్‌కు బయలుదేరారు. అక్కడ జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొనన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ, ఏపీ పీసీసీ చీఫ్‌లు మహేశ్‌కుమార్ గౌడ్, షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నేతలతో రాహుల్ చర్చించారు. గత 9 రోజులుగా ఏపీ, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణ శిబిరం అక్కడ కొనసాగుతోంది. అంతుకుముందు ఉదయం ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురూ వికారాబాద్ జిల్లాకు బయలుదేరారు. వికారాబాద్ ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రాంగణంలో పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి రాహుల్ గాంధీ హాజరు అయ్యారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రస్తుత రాజకీయ అంశాలు, పార్టీ బలోపేతం తదితర కీలక విషయాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులను ఖరారు చేసే అవకాశం ఉంది. రాజ్యసభ రేసులో అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, వీహెచ్, దొమ్మటి సాంబయ్య, బెల్లయ్య నాయక్, హజ్మతుల్లా హుస్సేన్ ఉన్నారు. వికారాబాద్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మంత్రి వివేక్ వెంకటస్వామి స్వాగతం పలికారు. హెలిప్యాడ్ దగ్గర బొకేతో స్వాగతం పలికిన మంత్రి వివేక్ రాహుల్ గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో సంపత్ కుమార్, షబ్బీర్ అలీ, సునీతారావులు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. సమావేశంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై రాహుల్ గాంధీ చర్చించినట్లు సమాచారం. రాహుల్ గాంధీతో పాటు కేసి వేణుగోపాల్ సమావేశంలో పాల్గొన్నారు.

# ఇగోలు పక్కన పెట్టి పనిచేయండి

**-మొదటిపేజీ తరువాయి:** డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. అనంతగిరి హరితా రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. మార్షల్ ఆర్ట్స్ చేస్తూ డీసీసీ అధ్యక్షులకు క్లాస్ చెప్పారు రాహుల్. జియు జిట్సు అనే మార్షల్ ఆర్ట్‌లో మెళకువలను డీసీసీ అధ్యక్షులకు వివరించారు. మార్షల్ ఆర్ట్స్‌ను వ్యక్తిగత జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఐడియాలజీపై క్లాస్ చెప్పారు. నాయకులు తమ అహంకారాన్ని పక్కన పెట్టి పని చేయాలని రాహుల్ సూచించారు. పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇస్తోందని.. ఇరాన్ వెనక చైనా, రష్యా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మోదీ పూర్తిగా సరెండర్ అయ్యారని.. ట్రంప్‌కు వ్యతిరేకంగా మోదీ పని చేయలేరని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు ముగియడంతో వికారాబాద్ నుంచి హెలికాప్టర్‌లో శంషాబాద్ వెళ్ళారు. అక్కడి నుంచి ఏఐసీసీ అగ్రనేత ఢిల్లీకి బయలుదేరి వెళతారు. ఇదిలావుంటే లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వికారాబాద్ పర్యటన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మర్యాదపూర్వకంగా కలిశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లోని హరిత రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డీసీసీ అధ్యక్షుల 10 రోజుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆయనతో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు తెలిసింది.

# మూసీపై బిఆర్ఎస్, బిజెపిల గోల

**-మొదటిపేజీ తరువాయి:** సబర్మతి నది ప్రక్షాళనకు, మూసీ ప్రక్షాళనతో సంబంధం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అంటున్నారని, ఆయన మాటలన్నీ అవాస్తవాలని తమ పరిశీలనలో తేలిందన్నారు.గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సబర్మతి నదిని 22 కిలోమీటర్ల దూరం ప్రక్షాళన చేయడానికి గుజరాత్ ప్రభుత్వం పది వేలమందిని తరలించినట్లు అక్కడి అధికారులే స్వయంగా చెప్పారని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలతో కలసి ఆయన సబర్మతి రివర్ ఫ్రంట్‌ను సందర్శించారు. అలగే విజయ డెయిరీ ఛైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మదర్ డెయిరీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డిలతో కలిసి ఆనంద్ అమూల్ పాల కేంద్రాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబర్మతి నీటిని ప్రక్షాళన చేసి పంటలకు అందిస్తున్నారని తెలిపారు. సబర్మతికి నీళ్లు నర్మదా నది నుంచి వస్తుంటే మూసీకి గోదావరి నుంచి తేవాలనేది రాష్ట్రప్రభుత్వ సంకల్పమని వివరించారు. సబర్మతి ప్రక్షాళనకు 2004 నుంచి 2014 వరకు 10 వేల మందిని తరలించినట్లు గుజరాత్ అధికారులు చెప్పారని, కానీ ఎవరినీ తరలించలేదని రామచందర్‌రావు అబద్ధాలాడుతున్నారని శ్రీహరి మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన చేపట్టకుండా.. మురికికూపంలోనే బతుకుదామా అని ప్రశ్నించారు. రేవంత్‌మూసీ ప్రక్షాళన చేస్తే ఎప్పటికీ సీఎంగా ఉండిపోతారని భయపడి భాజపా, భారాస నేతలు వ్యతిరేకిస్తున్నారని చామల చెప్పారు. హరీశ్, రామచందర్‌రావు సబర్మతి ప్రక్షాళన జరిగిన తీరుచూసి మాట్లాడాలన్నారు. అలాగే గుజరాత్ తరహాలో తెలంగాణలో పాడి రంగాన్ని అభివృద్ధి చేస్తామని, రైతులకు ఆదాయం, మహిళలకు ఆర్థిక సాధికారత, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని శ్రీహరి తెలిపారు. మంత్రి తదితరులు ఆదివారం గుజరాత్‌లోని అమూల్ పాల ఉత్పత్తి ప్లాంటును సందర్శించారు.

# దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

**-మొదటిపేజీ తరువాయి:** దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. గత ఐదు రోజుల క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. చికిత్స పూర్తయిన తర్వాత తిరిగి రావాలని భావిస్తున్న సమయంలో పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆయన దుబాయ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇరాన్, ఆదివారం అర్ధరాత్రి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లోని టెర్మినల్ – 3 సమీపంలో క్షిపణి దాడులు జరినట్లు సమాచారం. భద్రతా కారణాలతో అక్కడ ప్రభుత్వం విమానా రాకపోకలు నిలిపివేశాయి. దీంతో మంత్రి తుమ్మల అక్కడే చిక్కుకుపోయారు. దుబాయ్ ఎయిర్‌పోర్ట్ పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అన్ని విమానాలను అక్కడ ప్రభుత్వం రద్దు చేయడంతో మంత్రి తుమ్మల దుబాయ్‌లోనే చిక్కుకుపోయారు. అయితే, తాను సురక్షితంగా ఉన్నానని, ఎయిర్ పోర్టు క్లియరెన్స్ ఇచ్చే వరకు ఇండియా తిరిగి రాలేని పరిస్థితి అని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తుమ్మల తెలిపారు.

# బాన్సువాడ ఘటన దురదృష్టకరం

**-మొదటిపేజీ తరువాయి:** హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళ్లున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పర్యటన పాకెట్ మనీ కోసమేనా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ రూ.10 వేలకోట్లు ఇవ్వ గలదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పారన్నారు. ఒక్క తెలంగాణ నుంచే వెయ్యి కోట్లు గాంధీ కుంబానికి వెళ్తాయని ఆరోపించారు. కామారెడ్డి బాన్సువాడలో జరిగిన కలహాలలో జైలుకి పోయిన బాధితుల కుటుంబ సభ్యులను బండి సంజయ్ పరామర్శించారు. ముఖ్యమంత్రి బలిసినోడిని వదిలి పెట్టి నిరుపేదల జోలికి పోతున్నారు. రాహుల్ గాంధీ చేస్తున్నది రాజకీయ పర్యటనా? లేక కలెక్షన్ల సమీక్షనా? అని రాష్ట్రం చూస్తుందని అన్నారు. హైదరాబాద్ లో ఫాతిమా కళాశాలను వదిలి పెట్టి ఖమ్మంలో కళాశాలలను కూల్చిన గొప్పతనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల జోలికి వస్తె అదే బోల్డోజర్లు తీసుకుని నీపైకి వస్తాం. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక పోయినా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మనం తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్లనే మనం ఈ గోస పడుతున్నాం. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మనం ఆలోచించి ఓటు వేయాలి. కామారెడ్డిలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డిపై దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ దాడులు చేస్తే మేము సహించి ఊరుకోవడానికి బిఆర్ఎస్ నాయకులం కాదు. దేశంలో 20 రాష్ట్రాల్లో మేము అధికారంలో ఉన్నాం. అరాచకాలు, కూల్చివేతలు వెంటనే మానండి, ఇలాంటివి పునరావృతం అయితే మా ప్రణాళిక మేము సిద్ధం చేసుకుంటాం. గత 9 రోజులుగా వికారాబాద్ జిల్లా అనంతగిరి గుట్టల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం కొనసాగు వేశంలో పాల్గొని డీసీసీ అధ్యక్షులు, ముఖ్య నేతలకు దిశా నిర్దేశర చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఇక్కడికి వచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళిక బద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కా ర్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ రాహుల్ను ఉద్దేశిం చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

# ఈ యుద్ధం మరో నాలుగైదు వారాలు జరగొచ్చు

**-మొదటిపేజీ తరువాయి:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మరికొద్ది రోజుల పాటు పూర్తి స్థాయిలో కొనసాగుతుందన్నారు. అలాగే అమెరికా సైనికుల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు ముగ్గురు అమెరికా సైనికులు మృతి చెందారు. మా సైనికుల మృతికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటాం. యుద్ధం ముగిసేలోపు మరింత మంది అమెరికా సైనికులు ప్రాణాలు కోల్పోయే అవకాశముంది. అయినా ముందుకే వెళ్తాం. ఈ దాడుల వల్ల ఇరాన్‌లో 200 మంది మరణించినట్లు తెలిసింది. ఇరాన్ ఐఆర్‌జీసీ, మిలిటరీ దళాలు ఆయుధాలు వీడితే వారికి రక్షణ కల్పించేందుకు సిద్ధం. లేదంటే వారికి చావు తప్పదు. అలాగే చర్చల కోసం మా దౌత్య మార్గాలు ఇప్పటికీ తెరిచే ఉన్నాయి' అని ట్రంప్ పేర్కొన్నారు . అలాగే తనపై జరిగిన హత్యాయత్నాల గురించి కూడా ట్రంప్ స్పందించారు. 'ఖమేనీ ప్రోద్బలంతో నాపై ఇప్పటికి రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. అయితే, నేను మొదటి ప్రయత్నంలోనే అతడి కథను ముగించా. నన్ను పట్టుకోకముందే, నేను అతడిని పట్టుకున్నా. ఇరాన్‌పై విస్తృత స్థాయిలో దాడులు జరుపుతున్నాం. ఆ ఆపరేషన్ 4-5 వారాలు కొనసాగొచ్చు. యుద్ధ తీవ్రతను ఇదే విధంగా కొనసాగించడం అమెరికా, ఇజ్రాయెల్‌కు పెద్ద కష్టం కాదు' అని ట్రంప్ పేర్కొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో కుటుంబ సమేతంగా హోలీ జరుపుకోవాలి

- హోలీ పండగ సందర్భంగా ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు
- పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు ఎస్పీ శుభాకాంక్షలు
- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 02 మార్చి

ప్రశాంత వాతావరణంలో కుటుంబ సమేతంగా హోలీ జరుపుకోవాలి అని జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ, మెదక్ జిల్లా ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సమేతంగా సంతోషంగా హోలీ పండగను జరుపుకోవాలని కోరారు.అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపి జరిమానాలకు, రోడ్డు ప్రమాదాలకు కారకులై జైలు పాలుకావద్దని హెచ్చరించారు. హోలీ పండగ వేళ మన తోటి అడపడుచుల పట్ల గౌరవప్రదంగా నడుచుకోవాలని, పండగ పేరుతో అనవసరంగా కొత్త చిక్కులు కొని తెచ్చుకోవద్దని సూచించారు. గొడవలకు, అల్లర్లకు పాల్పడితే అస్సలు ఉపేక్షించబోమని, చట్ట పరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు. గతంలో పండగ వేళ మద్యం మత్తులో చెరువులు, కుంటాల వద్ద స్నానాలకు వెళ్లి ప్రమాదాలకు గురై అనేక కుటుంబాలకు విషాదాన్ని మిగిల్చిన ఘటనలను గుర్తు చేశారు. మద్యం మత్తులో ఎవరూ కూడా చెరువులు, కుంటాల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు.చిన్న పిల్లలు తప్పనిసరిగా తల్లిదండ్రుల సమక్షంలోనే స్నానాలకు వెళ్లాలని, అతి ఉత్సాహంతో ప్రమాదాల కు గురికాకూడదని అన్నారు. పిల్లల కదలికల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా దృష్టి పెట్టాలని, పిల్లల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని తెలిపారు. మన ఆనందం శాశ్వతంగా ఉండాలి. కానీ క్షణిక ఆనందం కోసం హోలీ పండగ వేళ చేసిన తప్పులు, జరిగిన ప్రమాదాలు లేదా మన అజాగ్రత్త వల్ల ఇతరులు ప్రమాదాలకు గురైతే, ఆ పండగ మొత్తం కుటుంబానికి చేదు జ్ఞాపకంగా మిగిలిపోతుందని హెచ్చరించారు.ఈ హోలీ పండగ ప్రతి ఒక్కరి జీవితాన్ని రంగులమయం చేయాలని ఆకాంక్షిస్తూ, జిల్లా ప్రజలందరికీ మరోసారి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.




# ప్రభుత్వాల నిర్లక్ష్యమే ప్రాణం తీసింది, శ్రీశైలం నిర్వాసితుడి గుండెపోటుతో మృతి

- ఉద్యోగం రాక ఆవేదన నాలుగు దశాబ్దాల పోరాటం విషాదం?
- జీవో 98 కోసం జీవితాంతం పోరాటం అలసిపోయిన గుండె ఆగింది!
- కురుమన్నకు నివాళులర్పించిన మూడు తాలుకల శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేరు మర్చి 02:

నాలుగు దశాబ్దాలుగా ఉద్యోగం కోసం పోరాటం చేస్తున్న శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుడు గుండెపోటుతో మృతి చెందిన విషాద ఘటన పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో చోటుచేసుకుంది. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 98 ప్రకారం ఉద్యోగం కోసం నిరంతరం ప్రయత్నాలు చేసిన పైగేరి కురుమన్న, ప్రభుత్వాల నిర్లక్ష్యం పై తీవ్ర మనోవేదనకు గురై సోమవారం తెల్లవారుజామున కన్నుమూశాడు. శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపులో ఇల్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు జీవో 98 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ కురుమన్న దీర్ఘకాలంగా పోరాటం కొనసాగించాడు. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆరు నెలల పాటు నిరవధిక రిలే దీక్షలు చేపట్టడంతో పాటు, రంగాపూర్ నుంచి జాతీయ రహదారి దిగ్బంధనంలో పాల్గొన్నాడు.అలాగే రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, ఐఏఎస్ అధికారులను పలుమార్లు కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేశాడు. తన వయస్సు మించిపోతు ండటంతో పాటు, ఇటు టీఆర్ఎస్, అటు కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా తమను పట్టించుకోవడం లేదన్న ఆవేదనతో ఆయన తీవ్ర ఆందోళనకు గురయ్యాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు సమాచారం.విషయం తెలిసిన వెంటనే మూడు తాలూకాల నిరుద్యోగ నిర్వాసితులు పెద్ద ఎత్తున గుమ్మడం గ్రామానికి చేరుకుని కురుమన్నకు ఘనంగా నివాళులర్పించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసిత నిరుద్యోగులకు జీవో 98ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం





తెలంగాణ పత్రిక పెబ్బేరు వనపర్తి జిల్లా మర్చి 02

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ బాధ్యతలు చేపట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కలెక్టర్‌గా మోహన్, డి.ఇ.ఓగా సురేందర్, హెచ్.ఎంగా పరమేష్ వ్యవహరించగా, మరో 40 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిర్వహించిన సమావేశంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విజేతలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏ.విష్ణువర్ధన్ రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుదర్శన్, ఇంద్రారావు, నరసింహ గౌడ్, అరుణ కుమారి, డి.కృష్ణయ్య, బీసన్న, నాగమణి, జి.రవి, శాయిగీత, ప్రసన్న కుమారి, మౌనిక, నరసింహ, వాణీశ్రీ, మన్నెమ్మ, కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో ఘనంగా హోలీ పండుగ





వెల్దుర్తి మండల ప్రతినిధి, మార్చ్ 02 (తెలంగాణ పత్రిక):

రంగుల పండుగగా ప్రసిద్ధిగాంచిన హోలీ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. చెడు మీద మంచి విజయం సాధించిన రోజుగా భావిస్తూ ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఈ పండుగను సోమవారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. రాత్రి పురోహితులు గిరీష్ శర్మ మంత్రోత్సవాల మధ్య కాముని దహనం చేశారు. ఉదయం పిండి వంటలు నైవేద్యాలు ముగించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులు స్నేహితులు ఒకరికొకరు రంగులు పూసుకొని స్నేహభావాన్ని పంచుకున్నారు. ప్రేమ, ఆప్యాయత, అనురాగం, ఆనందోత్సవం అనే పలురకాల రంగులతో కలగలిపి ఒకరి పై ఒకరు పూసుకొని ఆనంద కేరింతలతో స్నేహ భావాన్ని పంచుకున్నారు. పురాణాల ప్రకారం భక్త ప్రహ్లాదుని రక్షణ హోళిక అనే మహిళ దహనం వంటి సంఘటనలు గుర్తుగా హోళిక పండుగను జరుపుకున్నట్లు పురోహితులు తెలిపారు. ఈ పండుగ మనసులోని ద్వేషాలు విభేదాలను దహనం చేసి ప్రేమ ఐక్యతను పెంపొందించాలని సందేశాన్ని స్నేహితుల మధ్య ఉల్లాసంగా ఉత్సాహంగా హోలీ పండుగను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో యువకులు చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి మర్చి 02:

జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 40 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను సమగ్రంగా పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన పెండింగ్ అర్జీలను కూడా వారంలోపు పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# ప్రజావాణిలో పలు సమస్యల పై వినతులు స్వీకరించిన కలెక్టర్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చి 2

కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్,ఆర్డీఓ లతో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 62 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కలెక్టరేట్లో ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చి 2



మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 87వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ స్పీకర్ శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిష్పక్షపాతంగా వ్యవహరించిన గొప్ప ప్రజానాయకుడని తెలిపారు. స్పీకర్ హోదాలో ఆయన చూపిన క్రమశిక్షణ, పారదర్శకత,నైతిక విలువలు ప్రజా ప్రతినిధులకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పని చేసిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయులని అన్నారు. ఈతరం యువత ఆయన సేవాభావం,నాయకత్వ లక్షణాలు ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నాయకుల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. మాజీ స్పీకర్ శ్రీపాద రావు ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించిన అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ దరఖాస్తుల గడువు మార్చి 10 వరకు పొడిగింపు




తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేర్ మర్చి 02:

తెలంగాణ మోడల్ స్కూల్, పెబ్బేర్‌లో ఆరో తరగతిలో 100 సీట్లకు గాను, అలాగే ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీ కోసం నిర్వహించనున్న ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువును మార్చి 10 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ తెలిపారు. అర్హత గల, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నిర్ణీత తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. ప్రవేశాల సంబంధిత పూర్తి వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రది ంచాలని సూచించారు.

## లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 2

దమ్మపేట మండలం లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే జారె ఆది నారాయణ ఆకస్మికంగా సందర్శించారు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలలో నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లా డారు ఏ తరగతి చదువుతున్నారు భవిష్యత్తులో ఏమవ్వాలని లక్ష్యంగా పెట్టుకు న్నారో తెలుసుకున్నారు కొంతమందిని పాఠాలు చదివిస్తూ మరికొంతమందిని ప్రశ్నలు అడిగి వారి శక్తిని పరిశీలించారు పిల్లలు ధైర్యంగా సమాధానాలు చెప్పడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీమతి వరలక్ష్మి ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో కూడా ప్రత్యేకత ఏమాత్రం చూపకుండా సాధారణంగానే పాఠశాల పనితీరు ను పరిశీలించారు అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ బోధన విధానం విద్యార్థుల హాజరు శాతం పాఠశాలలో వసతులు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు.

## పంచాయతీ కార్యదర్శి అనంత్ కుమార్‌ని సన్మానించిన పాలకవర్గ సభ్యులు





తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 02)

దమ్మపేట పంచాయతీ కార్యదర్శిగా బండి అనంత్ కుమార్ నియమితులు అయిన సందర్భంగా దమ్మపేట పంచాయతీ పాలక వర్గ సభ్యులు సోమవారం పంచాయతీ కార్యాలయంలో అనంత్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్యదర్శి బండి అనంత్ కుమార్ వార్డు సభ్యులతో పరిచయం చేసుకొని త్వరలో మల్లారం రైతు వేదికలో జరగనున్న వార్డు మెంబర్ల శిక్షణ తరగతుల్లో ప్రతి ఒక్క వార్డు సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలి అని తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ పాలకవర్గ సభ్యుల పాత్ర కీలకమని అని అన్నారు. ప్రతి ఒక్కరు పంచాయతీ కార్యాలయంలో జరిగే సమావేశాలకు తప్పకుండా హాజరు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, దాసరోజు సరిత, పసుమర్తి కుసుమాంబ తదితరులు ఉన్నారు.

# కలికోట సూరమ్మ ప్రాజెక్టు పరిసరాల్లో పెద్దపులి కలకలం




– సూరమ్మ ప్రాజెక్ట్ పరిసరాల్లో ఆనవాళ్లు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు భయాందోళనలో ప్రజలు

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 2

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం కలికోట గ్రామంలోని సూరమ్మ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచరించినట్లు పాదముద్రికల ఆధారంగా అటవీ శాఖ అధికారులు గుర్తించారు కలికోట గ్రామంలోని మార్కం రాజేశం అనే రైతుకు చెందిన పొలంలో పెద్దపులి తిరిగిన ఆనవాళ్లను సోమవారం ఉదయం ఫారెస్ట్ అధికారులు పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామంలో రైతులు, ప్రజలు ఒంటరిగా రాత్రి సమయంలో తిరగవద్దని పశువులను అటవీలో కాకుండా ఇంటి వద్దనే కట్టేసుకోవాలని హెచ్చరికలు జారీ చేసినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు అలాగే పెద్దపులికి సంబంధించిన ఏ



సమాచారం తెలిసిన ఫారెస్ట్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలను కోరారు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి రేంజ్ ఆఫీసర్ పద్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సురేష్ కుమార్, సెక్షన్ ఆఫీసర్ ముస్తాక్ అలీ, బీట్ ఆఫీసర్స్ సాయిరాం, శ్రావణ్ కుమార్, బేస్ క్యాంప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి మార్చి 02(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

గ్రామాల సర్వతో ముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతా యుతంగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు (నాలుగు మండలాలకు చెందిన 4వ బ్యాచ్) నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి సోమవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్పంచులను ఉద్దేశించి మాట్లాడుతూ,శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో గ్రహించి, శిక్షణలో నేర్చుకున్న అన్ని విషయాలు గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామానికి మంచి చేయాలన్న, గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా చట్టపరమైన నిబంధనల మేరకు అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్యలను ఎలా గుర్తించాలి, వాటిని ఎలా పరిష్కరించాలి, అందుబాటులో ఉన్న నిధులను ఎలా సక్రమంగా వినియోగించుకోవాలి వంటి అంశాల పై ఈ శిక్షణ ద్వారా స్పష్టత లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యతని అన్నారు. నిధులను సక్రమంగా వినియోగించి, ప్రాధాన్యత ఆధారంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను మార్చి 31 లోగా పూర్తిచేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత



ఇవ్వాలని తెలిపారు. వేసవి కాలంలో నీటి సరఫరా సవ్యంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలతో మమేకమై బాధ్యతా యుతంగా పనిచేయాలని సర్పంచులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులకు సంబంధించిన మెటీరియల్‌తో కూడిన బ్యాగులను జిల్లా కలెక్టర్ సర్పంచులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు, డి.డబ్ల్యూ.ఓ లలిత కుమారి ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి సాంప్రదాయ పద్ధతిగా సహజరంగలతో కూలి పండుగ చేసుకోవాలి

– జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్

సంగారెడ్డి మార్చ్ 02(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ పరశుబంకాజ్ సోమవారం మాట్లాడుతూ, హోలీ పండుగను సాంప్రయపద్ధంగా సహజరంగలతోనే జరుపుకోవాలని సూచించారు. పండగంటే అందరికీ సంబరాలే కానీ ఇష్టం లేని వ్యక్తులకు రంగులు చల్లడం వంటివి చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం తాగి హోలీ పండుగ హోలీ ఆడితే కటన్స్ చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. గుడ్లు కొట్టుకొని నల్లటి కందన లాంటి రంగులను వాడొద్దని సహజసిద్ధమైన రంగులు పూసుకుంటే అది అందరి మనసులు కలిసిన చోటనే ఆడుకోవాలని ఆయన తెలిపారు. ఎవరో రోడ్డుపండి పోతుంటే వాళ్ళ మీద రంగులు చలితే బాగుండదు కటన్స్ చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతి విషయంలోనూ అందరూ సహజసిద్ధమైన రంగులతో హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.



# శిశు సంరక్షణకు ప్రాధాన్యం వయోవృద్ధుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి



– మహిళా ప్రాంగణంలోని శిశు గృహం, ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి మార్చి 02(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

జిల్లాలో చిన్నారుల సంరక్షణ, దత్తత ప్రక్రియ వేగవంతం చేయడం మరియు వయోవృద్ధుల సంక్షేమ సేవలను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం మహిళా ప్రాంగణంలోని శిశు గృహ కేంద్రం మరియు ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సేవల పై ఆరా తీసి, వృద్ధులకు అందుతున్న సదుపా యాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న ఏడుగురు చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందిస్తున్న పోషకాహారం (ఫీడింగ్), వైద్య సేవలు తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల దత్తత ప్రక్రియపై విచారణ చేయగా, దత్తత ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.శిశు గృహం ద్వారా చిన్నారులకు మంచి ఆరోగ్య సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. చిన్నారుల అవసరాలకు సంబంధించిన ఏవైనా అంశాలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం అక్కడే నిర్వహిస్తున్న వయోవృద్ధుల డే కేర్ (ప్రణామ్) సెంటర్‌ను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ కేంద్రం ద్వారా వయోవృద్ధులకు అందుతున్న సేవలపై అక్కడున్న వృద్ధులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వారు ఎప్పటి



నుంచి కేంద్రానికి వస్తున్నారు, ఏర్పాట్లు ఎలా ఉన్నాయి, రోజువారీ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తున్నారు అనే అంశాలపై ఆరా తీశారు. వృద్ధులు మాట్లాడుతూ, డే కేర్ సెంటర్‌లో క్యారం, చెస్, పత్రికలు, టీవీ వంటి సదుపాయాలు ఉండటంతో సంతోషంగా సమయం గడుపుతున్నామని, భోజనానికి ఇంటికి వెళ్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారు ఆహ్లాదకరంగా సమయం గడపడానికి డే కేర్ ప్రణామ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వృద్ధులు ఈ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డే కేర్ సెంటర్‌లోని మెంబర్‌షిప్ రిజిస్టర్, విజిటర్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. సెంటర్‌ను సందర్శించే వయోవృద్ధులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా డే కేర్ సెంటర్‌లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, మరింత మెరుగైన సేవలు అందించాలని, ఫిజియోథెరపీ సామగ్రి అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, డిసిపి రత్నం, మేనేజర్ మొగులయ్య, సఖి సీఏ కల్పన, డే కేర్ సిబ్బంది దీప, జయశ్రీ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. జిల్లా సమాచార కార్యాలయం, సంగారెడ్డి.

# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య





- ప్రజావాణి కి 56 అర్జీలు.

సంగారెడ్డి మార్చి 02(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ల ఉమహారతి తో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, తదితర అంశాలతో పాటు పంచాయతీరాజ్ ఇంజనిరింగ్, వ్యవసాయ, విద్య, వైద్య ఆరోగ్య, డి డబ్ల్యు ఓ, డి సి ఎస్ ఓ, పశుసంవర్ధక, శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్‌కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి లో 56 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అర్జి దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు.

# సంగారెడ్డి క్రీడల్లో జిల్లాకు పేరు తీసుకురావడం అభినందనీయం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

సంగారెడ్డి మార్చి 02 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

జిల్లా యువజన మరియు క్రీడా కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన సి.ఎం. కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో కూడా అద్భుత ప్రతిభ కనబర్చి మొదటి, రెండవ, మూడవ స్థానాలను సాధించారు. ఈ క్రీడాకారుల విజయాలను గుర్తించేందుకు జిల్లా కలెక్టర్ వారిని ఘనంగా సన్మానించారు. క్రీడా రంగంలో జిల్లాకి ప్రాతినిధ్యం వహిస్తూ విశేషంగా రాణించిన మొత్తం 75 మంది క్రీడాకారులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు . విభిన్న క్రీడా విభాగాల్లో జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విషయం తెలిసిందే. అత్య పత్య గేమ్ విభాగంలో బాలబాలికలు 24 మంది పాల్గొని రాష్ట్ర స్థాయిలో మెరిసిన ప్రదర్శన కనబరిచారు. రెజ్లింగ్‌లో 4 మంది, స్విమ్మింగ్‌లో 5మంది, కిక్‌బాక్సింగ్‌లో 6 మంది రాష్ట్రస్థాయిలో విజయాలను సాధించి జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చారు. వు షు 13 మంది క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ చూపగా, జిమ్నాస్టిక్స్‌లో 1, యోగా విభాగంలో 1, బాక్సింగ్‌లో ఇద్దరు రాష్ట్రస్థాయి పతకాలను సొంతం చేసుకున్నారు. అలాగే బాల్ బాడ్మింటన్‌లో 3, పవర్ లిఫ్టింగ్‌లో1, కరాటేలో 5, బాడ్మింటన్‌లో 4, తైక్వాండోలో 6, క్యారమ్ లో ఇద్దరు క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రాప్తి సాధించారు. ఈ విభాగాలన్నింటి లోనూ జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు తమ కృషి, నిబద్ధత, ప్రతిభతో ఎవరికి తీసిపోకుండా పోటీ పడి స్థానాలను సాధించడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... క్రీడా రంగంలో జిల్లాకు ఇది గర్వకారణం. రాష్ట్ర స్థాయి పోటీల్లో మెరిసిన ఈ యువ క్రీడాకారులు భవిష్యత్తులో దేశ స్థాయిలో రాణించే లా కురుషిచేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని మరింత ఎత్తుకు ఎదగాలని ఆశిస్తున్నాము అన్నారు. క్రీడాకారులు సాధించిన విజయం వారి కృషి ఫలితం, తల్లిదండ్రులు, కోచ్‌ల కృషి, శ్రమ కూడా దీనిలో భాగమేనని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి టి. అఖిలేష్ రెడ్డి ,సిబ్బంది పాల్గొన్నారు

# సదాశివపేటలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

- రూ.లక్ష విరాళం సంఘ భవనానికి భూమి కేటాయింపు పై హామీ




సదాశివపేట, మార్చి 2, (తెలంగాణ పత్రిక )

సదాశివపేట పట్టణంలోని స్థానిక చేనేత సహకార సంఘం ప్రాంగణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు పద్మశాలి కులానికి చెందిన నలుగురు కౌన్సిలర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ వైస్ చైర్‌పర్సన్ రేణుక చిరంజీవి మాట్లాడుతూ, సదాశివపేటలో పద్మశాలి కుల సంఘ భవన నిర్మాణానికి ల్యాండ్ అలాట్మెంట్ (భూమి కేటాయింపు) కల్పించేందుకు గౌరవ తూర్పు జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి గారి సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే సందర్భంగా సంఘ అభివృద్ధి కోసం రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఇండ్ల స్థలాలు లేని పద్మశాలి పేదలకు ప్రభుత్వ పరంగా ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని ఆమె భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కౌన్సిలర్లు శ్రీమతి బిట్ల నికిత ప్రేమ్, శ్రీమతి ప్రియాంక పవన్, శ్రీ ఫణి కృష్ణ, శ్రీమతి నాగుల మణెమ్మ విజయ్ హాజరై తమ మద్దతు తెలిపారు. గౌరవ అతిథులుగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండు సత్యనారాయణ, రాష్ట్ర యువజన అధ్యక్షుడు గంధమల్లె రాజు, ఈ కార్యక్రమ సభాధ్యక్షుడిగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి నక్క ప్రభాకర్, మార్కండేయ మందిరం చైర్మన్ లడ్డు (వెంకన్న)తో పాటు కుల సంఘం పెద్దలు గున్నాల సత్యం, చిలువేరి వెంకన్న, సిద్ధాపురం రాములు, యెన్నం మల్లేశం, నాగారం గోపాల్, పోల సిద్దిరాములు, మాణిక్యం, జి.కృష్ణ, కొంగరి ప్రభు, నాగారం పెంటన్న, మద్దెల రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,పద్మశాలి సంఘ అభివృద్ధి, పేదల సంక్షేమానికి అందరూ ఐక్యంగా సహకరించాలని పిలుపునిచ్చారు. విరాళం అందించి హామీలు ఇచ్చిన వైస్ చైర్‌పర్సన్ రేణుక చిరంజీవి గారికి సంఘ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం అంకెనపల్లిలో సాంస్కృతిక సారథి అవగాహన కార్యక్రమం

సదాశివపేట, మార్చి 2, (తెలంగాణ పత్రిక )




గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్య రక్షణకు పరిశుభ్రతే మూలస్తంభమని తెలియజేస్తూ సంగారెడ్డి జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో సోమవారం నాడు అంకెనపల్లి గ్రామంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిణి విజయలక్ష్మి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గ్రామంలో కళా ప్రదర్శనల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, పచ్చదనం, డ్రగ్స్ నివారణ, మూఢనమ్మకాల నిర్మూలన వంటి సామాజిక అంశాల పై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పాటలు, నృత్యాలు, నాటికల రూపంలో ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా సందేశాలు అందించారు.

విద్య ప్రాముఖ్యత యువతకు మార్గదర్శనం

చదువు వలన సమాజంలో మంచి గుర్తింపు, హోదా, గౌరవం లభిస్తాయని కళాకారులు వివరించారు. విద్యార్థులు గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వంటి దుష్ప్రవర్తనలకు లోనుకాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పాటల ద్వారా చైతన్యం కల్పించారు.విద్యార్థుల కదలికలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్షాకవచం

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, హెపటైటిస్ వంటి వ్యాధులను నివారించవచ్చని వివరించారు. దోమలు పెరగకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, దోమతెరలు వాడాలని సూచించారు. బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలికి, స్వచ్ఛ అంకెనపల్లిగా గ్రామాన్ని తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య మాట్లాడుతూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో అంకెనపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు. అందరూ కలిసిమెలిసి గ్రామాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జ్యోతి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అవినాష్, సంగమేష్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన కమిటీకి ఘన సన్మానం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చి 1

జగిత్యాల పట్టణం 18 వ వార్డులో కళాచీవాడ అంబేద్కర్ సంఘం నూతన కమిటీని ఘనంగా సన్మానించిన పట్టణ బిజెపి నాయకులు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తోడ్పడ తామని, సంఘంలో గల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సంఘ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. నూతన అధ్యక్షునిగా సుద్దాల గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా సుద్దాల విజేందర్, ఉపాధ్యక్షుడిగా బొల్లె రాజయ్య కోశాధికారిగా బొల్లారపు దినేష్, ఉప్పరి సతీష్, నలువాల కిషోర్ ఎన్నికయ్యారు.ఎన్నిక కాబడిన నూతన కమిటీ సభ్యులను బిజెపి నాయకులు ముద్దం నాగరాజు, ముద్దం గంగారెడ్డి, దొగ్గలి విజయ్, ములాసపు ప్రదీప్, జాజాల రాజు, ముద్దం మల్లేష్‌లు శాలువాతో సన్మానించారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ భర్త కాంగ్రెస్ నాయకుల పై దాడి



ఊర్కొండ మార్చి 02 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల కేంద్రంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి 5ఇండ్ల పేర్లు గ్రామ సెక్రటరీకి ఇవ్వడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ భర్త మ్యకల శ్రీనివాసులు, కుమారుడు తేజ కలిసి ఇందిరమ్మ కమిటీ సభ్యులను దుర్భాషలాడుతో వారిపై దాడికి దిగిన ఘటన సోమవారం చోటుచేసింది.సర్పంచ్ భర్త ఏం చేసుకుంటారో చేసుకొండి ఏం పీకలేరు అంటూ చెప్పలేని బూతు మాటలు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆరిఫ్ పై దాడికి దిగడం జరిగింది.అలాగే ఎస్సీ కేసుపై కూడా అసభ్యకరంగా మాట్లాడుతూ ఎవరేం చెయ్యలేరు అంటూ మాట్లాడడం జరిగింది.నీ అంతు చూస్తాం అంటూ బెదిరింపులకు గురిచేశారని,ఈ విషయం పై స్థానిక పోలీస్ స్టేషన్ లో వారిపై కేసు పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోరారు.

# ఇంటి వద్దకే రాములోరి కల్యాణ తలంబ్రాలు

- ఆర్టీసీ డిపో మేనేజర్ టి. శ్రీనివాస్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 02,(తెలంగాణ పత్రిక)

శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని భద్రాచలంలో జరుగు శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవ తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే చేరవేసేందుకు టిజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ టి. శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. శ్రీ సీతారాముల కల్యాణనికి భద్రాచలం వెళ్లలేని భక్తులకు ఈ కార్యక్రమం ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. తలంబ్రాలను కేవలం రూ, 151చెల్లించి బుక్ చేసుకోవచ్చన్నారు, www.tgsrtc logistics.co.ఇన్ ద్వార గాని,మంచిర్యాల డిపో పరిధిలోని అన్ని కార్గో సెంటర్ల లో బుకింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఒక్కో ప్యాకెట్ లో తలంబ్రాలతో పాటు ముత్యాలు కూడ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, సూపరింటెండెంట్ రాజబాబు, సీనియర్ అసిస్టెంట్ మహేందర్, కార్గో ఇంచార్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి





- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 02,(తెలంగాణ పత్రిక)

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన గజెల్లి నర్సయ్య తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి బోర్ వేశారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ కుమార్, బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన దాగం చరణ్ తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోరాడామని, తమ పేర్లను ఉద్యమకారుల జాబితాలో నమోదు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్ రార్ తమ తాత ముత్తాతలకు చెందిన షెత్ సింధీ భూములను అన్యాక్రాంతం కాకుండా తమకు వర్తించే విధంగా న్యాయ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ తారాబాయి, చునార్కర్ శ్యాం రావు తాము సంవత్సరాలుగా కాస్తు, కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూమికి నూతన పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన బొద్దుల స్వప్న దివ్యాంగురాలు అయిన తనకు ప్రభుత్వ పథకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన పోలికోట సుజిత్ నిరుపేద ట్రాన్స్ జెండర్ అయిన తనకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. డీ మార్కేషన్, జాతీయ రహదారుల విస్తరణలో అవార్డు పెంచాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల కబ్జాలు, బఫర్ జోన్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి చర్యలు తీసుకోవాలని, అంత్యోదయ కార్డు మంజూరు కొరకు ఇతర అంశాలపై దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**ఘనంగా దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి..**

అనంతరం దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, మంథని ప్రాంత అభివృద్ధిపై విశేష కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి వరం శాస్త్రిరోడ్డు 18వ వార్డుకు భారీ నిధులు



సదాశివపేట, మార్చి 2, (తెలంగాణ పత్రిక )

సదాశివపేట పట్టణంలోని శాస్త్రిరోడ్డు అభివృద్ధికి రూ.73 లక్షలు మంజూరు చేయించడంతో పాటు, 18వ వార్డులో రెండు బోర్లు, రూ.24 లక్షల వ్యయంతో అంతర్గత అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడంలో జగ్గారెడ్డి మరియునిర్మల జగ్గారెడ్డి కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో కూడా వార్డులోని మౌలిక సదుపాయాల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా అమలులో ఉన్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేసిన 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్‌తో పాటు వార్డు ప్రజలు, సదాశివపేట పట్టణ అభివృద్ధికి అండగా నిలుస్తున్న జగ్గారెడ్డి దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## 12 వ వార్డు కౌన్సిలర్ పులి మామిడి మమత రాజు దంపతులను ఘనంగా సన్మానించిన ఉషాకిరణ్ యూత్ సభ్యులు



సదాశివపేట, మార్చి 2, (తెలంగాణ పత్రిక )

సదాశివపేట పట్టణంలోని పి.ఎం. ఆర్ క్యాంపు కార్యాలయంలో సాధారణ మున్సిపల్ ఎన్నికలలో 12వ వార్డు నుండి గెలిచినటు వంటి పులిమామిడి మమత రాజు దంపతులను ఉషాకిరణ్ యూత్ సభ్యులు శాలువాలతో మరియు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి సందర్భంగా బామిని రవి కుమార్ మాట్లాడుతూ మా చిన్నానాటి మిత్రుడు పులిమామిడి రాజు రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఎత్తుకు యెదగాలని వారు ఇట్టి సందర్భంగా గుర్తు జేశారు. ఇలాంటి మంచి మిత్రుడు మాకందరికి దొరకడం మా పూర్వజన్మ సుకృతమని బామిని రవి మరియు బుసరెడ్డి పల్లి వెంకటేశం అన్నారు. అదేవిధంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఇంత చక్కటి మిత్రులు నా వెన్నంటు ఉండి ముందుకు నడిపిస్తున్నందుకు ఉషాకిరణ్ యూత్ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలందరికి మరియు మిత్రులందరికి మరియు శ్రేయోభిలాషులకు ముందుగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు, సభ్యులు, మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కేండేయ దేవాలయాన్ని దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్





జగిత్యాల ప్రతినిధి, మర్చి 02,(తెలంగాణ పత్రిక):

జగిత్యాలలోని శ్రీ భక్త మార్కేండేయ దేవాలయాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ మానపురి పవిత్ర మహేష్ మరియు పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్ ( జి ఆర్ ) ప్రతినిధులు సమిండ్ల వాణి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్‌పర్సన్ 24వ వార్డును సందర్శించి పారిశుధ్య మరియు అభివృద్ధి పనులను పరిశీలించారు. వార్డులలో పారిశుధ్య పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్య దర్శి గాదాసు రాజేందర్, బోగ రాజు, కొక్కుల ప్రభాకర్, వేముల శంకర్, కస్తూరి నరేష్, కొప్పుసందీప్,మ్యాన శబరీ,సాంబారి కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం

- గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ కోడి శ్రీనివాసులు...
- గాంధీజీ ఫౌండేషన్ వారి 27వ నెల సరుకుల పంపిణీ
- మున్సిపల్ చైర్మన్: డాక్టర్ కోడి శ్రీనివాసులు



చండూరు తెలంగాణ పత్రిక మార్చి 2

రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 27 నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంత వరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తు న్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బోడ సాయిరామ్, బుషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపల్ అబ్బుర పరిచిన గాంధీజీ స్వపరిపాలన




చండూర్ తెలంగాణ పత్రిక మార్చి 2

చండూరు విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించినట్లు చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు, చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. సోమవారం నాడు గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలుగా పెద్ద కాన్వాయ్‌గా చండూరు మున్సిపాలిటీ వీధుల్లో తిరుగుతూ... ప్రజలను పలకరించడంతో నిజంగా ముఖ్యమంత్రి మరియు మంత్రులు చండూరుకు వచ్చారా అన్నట్లుగా ప్రజలందరూ ఎంతో ఆసక్తితో తిలకించారు. కలెక్టర్, డీఈవో, ఎంఈఓ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది. స్వపరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ స్వపరిపాలన దినోత్సవం లో సీఎంగా సాయి విగ్నేష్, డిప్యూటీ సీఎంగా కె.చందు,మంత్రిగా బి సాయిరాం, హర్షవర్ధన్, ప్రతిపక్ష నాయకులుగా కె.సాయిరాం, వై ఈశ్వర్, కె ప్రదీప్, జే. శివప్రసాద్, కలెక్టర్‌గా ఏ శిరీష, జాయింట్ కలెక్టర్‌గా ఆర్ వర్షిత, ఆర్డీఓగా కావ్య, డీఈవోగా బి. జయశ్రీ, ఎండి జోహా, కరస్పాండెంటుగా కె. దివ్య, హెచ్‌ఎంగా జి. యమునా జి. భార్గవి, తమ తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హిమ్మత్ నగర్‌లో ముందస్తు హోలీ వేడుకలు




వీణవంక ప్రతినిధి, మార్చి 2( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సహజ సిద్ధమైనటువంటి గోగి పువ్వుతో రంగులు తయారు చేసి హోలీ పండుగ సెలబ్రేషన్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుపుకునే ఈ హోలీ పండుగ దేశంలో ఉన్న వివిధ మతాలు కులాలు అందరూ కలిసి భిన్నత్వంలో ఏకత్వంగా జీవిస్తూ సంతోషంగా సోదర భావంతో జరుపుకునే పండుగ ఈ హోలీ పండుగ అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేణు, రజిత, అంగన్వాడి టీచర్లు లావణ్య, స్వరూప,ఆయమ్మలు సమ్మక్క, రాధమ్మ పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ డాక్టరేట్ అవార్డు అందుకున్న సింగం భాస్కర్

జగిత్యాల ప్రతినిధి , మర్చి 02, (తెలంగాణ పత్రిక ):



జగిత్యాల జిల్లాకు చెందిన నేతాజీ జూనియర్ కాలేజీ అధినేత సింగం భాస్కర్ కి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. ఇంటర్నేషనల్ తమిళ్ కల్చరల్ యూనివర్సిటీ వారు చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ సివిల్ జడ్జి కె. వెంకటేశన్ చేతుల మీదుగా ఆయనకు హానరరీ డాక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రముఖులు డాక్టర్ ఆనంద్ రాజ్, డాక్టర్ కోటర్ వాయి నాగార్జున్, డాక్టర్ కె. మణిగండ రాజా మరియు ప్రముఖ సినీనటి డాక్టర్ నిరోషా పాల్గొన్నారు. గత 38 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలందిస్తూ అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దిన సింగం భాస్కర్ వారిని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో ఉన్నత స్థానాలలో నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. వారిలో జగిత్యాల రామాలయం మాజీ అధ్యక్షులు సింగం గంగాధర్ బీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పట్టణ బీజేపీ మహిళా అధ్యక్షురాలు సింగం పద్మ మాజీ మున్సిపల్ చైర్మన్లు జి.ఆర్ దేశాయి, అడువాల జ్యోతి లక్ష్మణ్, కెఎల్ గ్రూప్స్ చైర్మన్ కొండ లక్ష్మణ్, జగిత్యాల పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, పో.ప జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేష్, అలిశెట్టి రాజు, వడ్డేపల్లి శ్రీనివాస్, ఆడెపు రాజశేఖర్ డాక్టర్ హేమంత్, డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి భీమనాతి ఉమాదేవి, డాక్టర్ శంకర్, పద్మశాలి సేవా సంఘం అర్బన్ కాలనీ అధ్యక్షులు భోగ నాగ భూషణం, ఒకేషనల్ జూనియర్ కళాశాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస రావు సెక్రటరీ హరికృష్ణ సింగం లత, ఐశ్వర్య, రేవతి డాక్టర్ సతీష్, డాక్టర్ ప్రశాంత్ పులిశెట్టి ప్రభాకర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అవార్డు గ్రహీత సింగం భాస్కర్ ని అభినందించారు.

# వైభవంగా శ్రీ శ్రీ గుంజేడు ముసలమ్మ మహా జాతర

- మార్చి 4 నుండి ప్రారంభమయ్యే ముసలమ్మ జాతరను విజయవంతం చేయండి
- ప్రకృతి ఒడిలో పులకించే.. పచ్చని అడవుల మధ్య వెలసిన ముసలమ్మ తల్లి జాతర

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని గుంజేడు అడవుల్లో ఘనంగా గుంజేడు ముసలమ్మా జాతర. భక్తుల సందడితో అడవి తల్లి పులకించిపోతోంది. శ్రీ శ్రీ గుంజేడు ముసలమ్మ తల్లి కోరిన కోర్కెలు తీర్చే తల్లి, గిరిజన సంస్కృతికి నిలువుటద్దం ఈ జాతర. రెండేళ్లకు ఒకసారి వచ్చే ఈ వనదేవత పండుగ కోసం భక్తులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇది కేవలం మొక్కుల పండుగ మాత్రమే కాదు. ప్రకృతికి, మనిషికి మధ్య ఉన్న విడదీయరాని అనుబంధానికి ప్రతీక. మార్చి 4వ, తారీకు నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్న ఈ జాతరకు ముస్తాబైన, గుంజేడు ముసలమ్మా తల్లి కి దేవాదాయ శాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. వేల సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అమ్మవారి ఆశీస్సులు అందనున్నాయి. గిరిజన సంప్రదాయ పూజలు, డప్పు చప్పుళ్లు, భక్తుల జయ జయధ్వానాల మధ్య అడవి తల్లి ఆధ్యాత్మిక వేదికగా మారనుంది. వనదేవత ఆశీస్సుల కోసం, ఆ ప్రకృతి మాత ఒడిలో తరించేందుకు, శ్రీ శ్రీ గుంజేడు ముసలమ్మ దర్శనం పొంది, కరుణాకటాక్షా లను, దీవెనలు పొంది. భక్తులు అందరూ శ్రీ శ్రీ గుంజేడు ముసలమ్మ జాతరను, విజయవంతం చేయాలని దేవాలయ అభివృద్ధి ఉత్సవ కమిటీవారు విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ ఉప సర్పంచ్ కార్యదర్శి పై వార్డు సభ్యుల నిరసన

- తమకు తెలియకుండా 14 లక్షల రూపాయలు విడుదల చేశారంటూ ఆరోపణ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చ్ 2



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున గ్రామపంచాయతీ పాలకవర్గం జనరల్ బాడీ మీటింగ్ ను సభ్యులందరూ కలిసి బహిష్కరించడం జరిగింది. పాలకవర్గ సభ్యుల ఆమోదం లేకుండా పంచాయతీ నిధుల నుంచి రూ.14లక్షలు రూపాయలు గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గానికి తెలియకుండా డబ్బులు తీసారని వార్డు సభ్యులు అందరూ కలిసి బాడీ సమావేశాన్ని రద్దు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డబ్బులు విడుదల చేస్తే కొందరు దీపం ఉండగానే చక్కదిద్దుకోవాలనే ఆలోచనలో ప్రజల సొమ్మును పక్కదారి పట్టిస్తూ నిధులు కాజేస్తున్నారు అసలే వెనుకబడిన గ్రామంగా ఉన్న గ్రామాన్ని అభివృద్ధి నడిపిస్తారని ఆశిస్తుంటే కొద్దిపాటి వచ్చిన డబ్బులను గ్రామాల అభివృద్ధి కోసం పని చేయాల్సిన సర్పంచులు, ఉప సర్పంచులు అందిన కాడికి దండుకుంటున్నారంటూ గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి ఈ నిరసన కార్యక్రమంలో వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్సు ఎగదండి స్వామి దేవసాని కృష్ణ కరువారి శంకర్ ఎగదండి అర్జున్ చిలుక ప్రశాంత్ బండి శ్రీమతి అక్కపల్లి లత అక్కపల్లి శిరీష గొల్ల సుశాంతిక నేతికుంట వరలక్ష్మి ఈరవేణి శ్రావణి గ్యార దేవరాజు సాధక బేగం ఈరవేణి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కరాటే బెల్ట్ సర్టిఫికెట్ల, బహుమతులు, అందజేత





మిర్యాలగూడ ప్రతినిధి//మార్చ్ 2:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నందు నిర్వహించిన కరాటే బెల్ట్ సర్టిఫికెట్ ల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటుడు సుమన్ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్‌లు విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు బహుమతులు అందించటం జరిగింది. అనంతరం వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ ఆర్ మాట్లాడుతూ విద్యార్థులకి ఆత్మరక్షణ క్రీడలు కరాటేలను నేర్పించడం ద్వారా ఆత్మధైర్యంతో పాటు, శారీరకంగా మానసికంగా దృఢంగా తయారు అవుతారు. కావున ప్రతి ఒక్కరు తమ పిల్లలకు కరాటే బాక్సింగ్ లాంటి ఆత్మ రక్షణ శిక్షణలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న కౌన్సిలర్ బూడిద సైదులు ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# వీణవంక లో అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ పంపిణీ..

- గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్.

వీణవంక ప్రతినిధి, మార్చ్ 2 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో సోమవారం ఆరోగ్యలక్ష్మి నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు, పాలు, పౌష్టికాహారం, బాలామృతం, కురుకురేలను అందిస్తూ, మహిళల ఆరోగ్య సంక్షేమానికి కృషి చేస్తుందని, గర్భిణీ మహిళలు, బాలింతలు, పిల్లలకు ఆరోగ్య సంరక్షణకు సరైన సమయం లో టీకాలు అందించాలని,అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించుకొని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందాలని, ప్రీస్కూల్ పిల్లలకు ఏక రూపు దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌తో పాటుగా,గ్రామ కార్యదర్శి యశోద, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం,ఆశాలు, ఆయాలు,గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

చేగుంట మార్చి 2 (తెలంగాణ పత్రిక)



చేగుంట మండల్ పొలంపల్లి గ్రామ శివారులో చేగుంట మెదక్ రోడ్డు పక్కన ఒక గుర్తు తెలియని భిక్షాటన చేసే మగ వ్యక్తి వయసు సుమారు 35 నుంచి 45 సంవత్సరాలు గల వ్యక్తి రోడ్డు పక్కన పడుకొని మృతి చెంది ఉన్నాడు ఇట్టి విషయములో చైతన్య కుమార్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చేగుంట పిఎస్ దర్యాప్తు ప్రారంభించడమైనది మృతిని వివరాలు తెలిసినచో చేగుంట పోలీస్ స్టేషన్ కు తెలపగలరు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి జాతర



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 2

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం ఇప్ప పెల్లి, గంభీర్ పూర్ గ్రామాల్లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర సోమవారం భక్తజన సందడితో ఘనంగా జరిగింది ఉదయం వేళ దేవాలయంలో భక్తులు ప్రత్యేకంగా పూజలు చేశారు భక్తులు స్వామివారి కల్యాణం జరిపించారు స్వామివారి కల్యాణ అనంతరం భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మనసు లేని పనికి విలువ లేదు జీవిత దారిలో నడవాల్సింది మనమే

- సేకరణ:ఎం.గోపాలకృష్ణ పెబ్బేరు రిపోర్టర్

తెలంగాణ పత్రిక పెబ్బేరు:

జీవితంలో చిన్న పని, పెద్ద పని అనే తేడా మనం పెట్టుకున్నదే. గడ్డిపోచ విలువ చేయని చిన్న పనైనా, సింహాసనం మీద కూర్చుని రాజ్యమేలే పెద్ద పనైనా ఏ పని అయినా మనసు లేకుండా చేస్తే అది నిష్ప్రయోజనమే అవుతుంది. పనిపై ప్రేమ, ఆసక్తి, అంకితభావం లేకపోతే ఆ పని ఎంత గొప్పదైనా ఫలితం ఇవ్వదు. అందుకే మనకు ఇష్టంలేని పనిని బలవంతంగా చేయడం కంటే, మనసుతో చేయగల పనిని ఎంచుకోవడం మేలైన మార్గం. మనసు ఉన్న చోటే విజయానికి మార్గం ఉంటుంది. ప్రేమతో చేసిన చిన్న పని కూడా గొప్ప ఫలితాలను ఇస్తుంది. అదే నిర్లక్ష్యంతో చేసిన పెద్ద పని కూడా విలువ కోల్పోతుంది. పని పరిమాణం కాదు, దాని పట్ల మన దృక్పథమే అసలు ప్రమాణం. మనసుపెట్టి చేసిన ప్రతి పని మన వ్యక్తిత్వాన్ని మెరుగు పరుస్తుంది, మన ప్రయాణానికి అర్థాన్ని ఇస్తుంది. జీవితం మనం నడిచే దారి లాంటిది. ఈ ప్రయాణంలో మనతో పాటు నడిచే వారు చాలామంది ఉంటారు స్నేహితులు, కుటుంబ సభ్యులు, గురువులు. వారు మనకు తోడుగా ఉంటారు, ధైర్యం చెబుతారు, దారి చూపుతారు. కానీ మన బదులుగా ఎవరూ నడవలేరు. ప్రతి అడుగు మనమే వేయాలి. ప్రతి నిర్ణయం మనదే కావాలి. ప్రతి పోరాటం మనమే ఎదుర్కోవాలి. జీవిత మార్గం ఎప్పుడూ సులభం కాదు. కొన్నిసార్లు ముళ్లతో నిండిన దారిలా అనిపిస్తుంది. అలసట, నిరాశ, విఫలాలు మన ముందుకు వస్తాయి. అయినప్పటికీ ఆగిపోవడం పరిష్కారం కాదు. మన లక్ష్యంపై ప్రేమ ఉంటే, మన ప్రయాణంపై నమ్మకం ఉంటే, ఎంత కష్టమైనా ముందుకు సాగగలం. మన అడుగులే మన భవిష్యత్తును నిర్మిస్తాయి. అంతిమంగా చెప్పాలంటే, పనిని ప్రేమతో చేయడం జీవితాన్ని ధైర్యంగా నడవడం –ఈ రెండూ విజయానికి మూల సూత్రాలు. మనసు లేక చేసే పనికి దూరంగా ఉండాలి; మనసున్న దారిలో ధైర్యంగా నడవాలి. ఎందుకంటే ఈ జీవిత ప్రయాణం మనదే నడవాల్సింది కూడా మనమే.

# ప్రధానమంత్రి సంసాద్ క్రీడలల్లో రన్నర్ గా గంభీరావుపేట

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 2



ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం (కేలోఇండియా జీతో ఇండియా) కరీంనగర్ పార్లమెంటులోని అసెంబ్లీ వారీగా నిర్వహించిన క్రీడలలో సిరిసిల్ల నియోజకవర్గంలోనీ గంభీరావుపేట మండలం నుండి పాల్గొన్న వాలీబాల్ కబడ్డీ టీంలో రెండు టీంలు రన్నర్ నిలిచాయి తదుపరి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగే మ్యాచ్ లలో ఈ టీంలో పాల్గొంటాయి పాలనరన్నర్ గా నిలిచిన వాలీబాల్ టీం మహేందర్ నరేందర్ లింగం భరత్ చరణ్ అర్జున్ కృష్ణ హరికృష్ణ కబడ్డీ టీం మధు నిఖిల్ మహేందర్ స్వామి అజయ్ అభినయ్ వినయ్ రన్నర విజేతలుగా నిలిచిన వారినీ బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ మండలం ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ కన్వీనర్ డాక్టర్ సత్య నారాయణ కోకన్వీనర్ దేవేందర్ యాదవ్ రాజు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



## ఏవో పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వీణవంక రైతులు




వీణవంక ప్రతినిధి, మార్చ్ 2 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యవసాయ అధికారి రైతులకు అందుబాటులో ఉండడం లేదని, కనీసం ఫోన్లో అందుబాటులో ఉండడం లేదని, వీణవంక మండల రైతులు సోమవారం ప్రజావాణిలో ఏవో, అగ్రోస్ సేవా కేంద్రాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ.. వీణవంక మండలంలోని ఆగ్రోస్ ఫెర్టిలైజర్ షాపులు స్టాకులను నమోదు లేదని, ఎరువులను తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని, డీఏపీ ధర 1350 రూపాయలు ఉండగా, 1450 రూపాయలకు విక్రయించడం జరుగుతుందని, ప్రతి ఫెర్టిలైజర్ షాప్ లలో ఎరువుల బస్తాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం ఇచ్చిన,ఏవో స్పందించడం లేదని, యూరియా ఆప్ రావడంతో రైతులు ఫోన్ నెంబర్ లింక్ లేక చాలా అవస్థలు పడుతున్నారని, కిందిస్థాయి సిబ్బంది సైతం రైతులను ఇబ్బంది గురి చేస్తున్నారని, ఏవో నిర్లక్ష్యపు ధోరణి కారణంగా ఫెర్టిలైజర్ షాపు యజమానులు ధరల నియంత్రణ లేక, ఇష్టవచ్చిన ధరలకు ఎరువులను, పురుగు మందులు అమ్మడం జరుగుతుందని, జిల్లా అధికారులు ఏవో పై,ఫెర్టిలైజర్ షాప్ లపై, స్టాక్ వివరాలపై తక్షణమే విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

## కరీంనగర్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సామాజిక కార్యకర్త దేవునూరి శ్రీనివాస్



వీణవంక ప్రతినిధి, మార్చ్ 2 ( తెలంగాణ పత్రిక).

కరీంనగర్ జిల్లా కు నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రా ఐఏఎస్ ను సోమవారం వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, ఎంపీ, ఎమ్మెల్యే కాంటెస్టెంట్ అభ్యర్థి దేవునూరి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలుసుకొని, పూలమొక్కను అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఇసుకబావి గూడెం లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం

**– పశువుల వ్యాధులను గుర్తించి సంబంధిత వైద్యాన్ని అందించిన డాక్టర్ వినయ్ కుమార్**






మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 2:(తెలంగాణ పత్రిక):-

పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మాడుగుల పల్లి మండలం ఇసుక బావి గూడెం గ్రామంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 62 గేదెలకు పలు రకాల వ్యాధులని గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించారు. మరియు 40 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి,మాడుగులపల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్, గోపాలమిత్ర సూపర్వైజర్ మల్లాల శివారెడ్డి, గోపాల మిత్రులు నరేందర్, సందీప్, ప్రభాకర్, రైతులు, మల్లాల లక్ష్మారెడ్డి, వల్లపు రెడ్డి వెంకట్ రెడ్డి, మేడి ప్రవీన్, పుట్టల బిక్షం, తంగేళ్ల సంజీవరెడ్డి, మంచి కంటి మధురెడ్డి, రాచూరి వెంకటయ్య, వల్లందాస్ అశోక్, ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో ఇసుకబాయగూడెం పాడి రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , మార్చి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కామారెడ్డి జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన జిల్లాలో ఆహార భద్రత విద్యాసంస్థలలో నాణ్యమైన భోజన సరఫరా అంశాల పై జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.



**అదనపు కలెక్టర్ (రెవెన్యూ)**

ఫుడ్ సేఫ్టీ నాణ్యత 2006 కింద న్యాయనిర్ణేత అధికారిగా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన వివిధ కమిటీలకు అధిపతిగా వ్యవహరించి, జిల్లా స్థాయిలో ఆహార భద్రతా అధికారుల పనితీరును పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో ఆహార నాణ్యత మెరుగుదలకు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

**జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి**

ప్రభుత్వ నివాస విద్యాసంస్థలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించి, ప్రతి నెల ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు మందుల నిల్వలు, వైద్య సదుపాయాలను సిద్ధంగా ఉంచాలి. కౌమారదశ బాలికలకు ఐరన్ అధికంగా ఉండే మాత్రలు అందించి రక్తహీనతను తగ్గించాలి. ఫుడ్ పాయిజనింగ్ ఘటనల సమయంలో ఆహార భద్రతా విభాగంతో సమన్వయం చేసుకోవాలి. జిల్లా విద్యాశాఖఅధికారి పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం అందించబడుతున్నదీ క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. ప్రతి పాఠశాలలో ఆహార భద్రతా కమిటీలు ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు వడ్డించే ముందు ఆహారాన్ని కమిటీ సభ్యులు రుచి చూసే విధానం అమలు చేయాలి. సురక్షిత తాగునీటి సరఫరా , ఆర్ ఓ ప్లాంట్లు, నీటి ట్యాంకుల శుభ్రతను పర్యవేక్షించాలి. వంటగదుల్లో పరిశుభ్రత పాటిస్తూ వంటవారు చేతి తొడుగులు, టోపీలు ధరించేలా చూడాలి. పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి వడ్డించేలా చర్యలు తీసుకోవాలి. వంటచేసేవారికి , ఆహార నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**జిల్లా సంక్షేమ అధికారి**

గిరిజన విద్యార్థులు, పిల్లల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి. ఆరోగ్య శిబిరాల నిర్వహణలో వైద్య శాఖతో సమన్వయం చేసుకోవాలి. వ్యక్తిగత పరిశుభ్రత పారిశుధ్యం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. కౌమార బాలికల లో రక్తహీనత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలనుకింద ఉచితంగా నమోదు చేయించాలి. ఆహార నిర్వాహకులందరిలో అవగాహన పెంపొందించాలి.

**జిల్లా పంచాయతీ రాజ్ అధికారి**

గ్రామపంచాయతీ స్థాయిలోని అన్ని ఆహార వ్యాపార నిర్వాహకులను FSSAI కింద నమోదు చేయించాలని సూచించాలి. మండల స్థాయిలో లైసెన్స్ మేళాలు/రిజిస్ట్రేషన్ శిబిరాల సమయంలో ఆహార భద్రతా శాఖతో సమన్వయం చేసుకోవాలి. ఫుడ్ పాయిజనింగ్ ఘటనల సమయంలో తక్షణ సమన్వయం చేయాలి.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆహార వ్యాపార నిర్వాహకులు ఆహార భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా ఆహార భద్రత అధికారి శిరీష, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి రవీందర్, జిల్లా విద్యశాఖ అధికారి రాజు, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, ఫుడ్ సేఫ్టీ అధికారి విక్రమ్ , తదితరులు పాల్గొన్నారు

# 2025-26 రబీ వరి సేకరణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి





**– కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ,మార్చ్ 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

2025–26 రబీ సీజన్ కు సంబంధించిన వరి సేకరణ కార్యాచరణ ప్రణాళిక పై కామారెడ్డి జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులు, రైస్ మిల్లుల యజమానులతో జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా , సమయపాలనతో కొనుగోలు ప్రక్రియ చేపట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సాగు విస్తీర్ణం & ఉత్పత్తి అంచనా, జిల్లాలో ఈ రబీ సీజన్‌లో గణనీయమైన విస్తీర్ణంలో వరి సాగు చేయబడినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా వేసిందని, హెక్టారుకు సగటు దిగుబడి ఆధారంగా మొత్తం ఉత్పత్తి అంచనా ప్రకారం, మార్కెట్ రాకపోకలు స్థానిక వినియోగం , విత్తన అవసరాలను మినహాయించి, మిగిలిన వరి మార్కెట్‌కు రానుందని. వరి మార్కెట్‌లోకి మార్చి చివరి వారంలో వస్తుందని ఏప్రిల్ మొదటి వారం లో ప్రారంభించాలని పేర్కొన్నారు. కొనుగోళ్ల వివరాలు, అవసరమైన గన్నీ సంచులు, తేమ కొలిచే యంత్రాలు, హామీ ధర చెల్లింపుల కోసం సాంకేతిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తాగునీరు, నీడ, పారిశుధ్య సదుపాయాలు కల్పించాలని, కేంద్రాలలో వైద్య సిబ్బందిని నియమించి ORS ప్యాకెట్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.తేమ శాతం నిబంధనల ప్రకారం మాత్రమే కొనుగోలు చేపట్టాలని రైతులకు చెల్లింపులు నిర్దిష్ట కాలపరిమితి లో వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని, రవాణా, నిల్వ సదుపాయాలు ముందస్తుగా సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ విక్టర్, సివిల్ సప్లై అధికారి, వెంకటేశ్వర్లు, ఐవీ శ్రీకాంత్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, రైస్ మిల్లర్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

**– శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన**

**– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి ,మార్చి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా యువజన & క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు.

**దుద్దిళ్ల శ్రీపాద రావు**

02 మార్చి 1935న జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ధన్వాడ గ్రామంలో జన్మించారు. స్వగ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి, మంథనిలో ఉన్నత విద్యను అభ్యసించారు. అనంతరం హైదరాబాద్ లో ఇంటర్మీడియట్, బి.ఎస్‌సి., ఆర్ట్స్ , లా విద్యలను అభ్యసించారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడైన ఆయన, ధన్వాడ గ్రామ సర్పంచ్‌గా పలు మార్లు సేవలందించారు. 1980లు మరియు 1990ల ప్రారంభంలో మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారు. స్పీకర్ గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారు. సభ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయన్నారు. 1999 ఏప్రిల్ 13 న కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామ సమీపంలో దుర్మరణం చెందారని, ఆయన సేవలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీఓ వీణ, డీవైఎస్‌ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా అధికారులు, టీజీవో, టీఎన్జీఓల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలు అనిత కుటుంబానికి 40 వేల ఆర్థిక సహాయం

- స్నేహానికి మరణం లేదు. కష్టంలో వీడని తోడు!
- “అక్షరాలు నేర్చుకున్న చోట, ఆప్యాయతలు పంచుకున్నాం
- ఆనాటి స్కూల్ బెంచ్ సాక్షిగా .. ఆపదలో అండగా నిలిచాం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల పరిధిలో ని, సాదిరెడ్డిపల్లి గిరిజన ఉన్నత పాఠశాల మాకు కేవలం విద్యను మాత్రమే కాదు, జీవితాంతం తోడుండే స్నేహాన్ని ఇచ్చింది. మా మిత్రురాలు అనిత భర్త, గుజ్జ కమలాకర్ రావు (ఎంచగూడ) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం, మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. మిత్రురాలి కుటుంబం పడుతున్న బాధ చూసి, తల్లడిల్లిన పదవ తరగతి 2003-2004 బ్యాచ్ మిత్రులమంతా ఒకే తాటిపై ఏకమయ్యాము. అనిత కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదానంతరం వారి కూతురి భవిష్యత్తు కోసం మా వంతుగా, 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. డబ్బు ప్రాణాన్ని తిరిగి తీసుకురాలేదు. కానీ, నీ కుటుంబం ఒంటరిది కాదు, మేమంతా నీకు తోడున్నాం అని చెప్పే మా చిరు ప్రయత్నం ఇది.“ కమలాకర్ రావు ఆత్మకు శాంతి



చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని, గుజ్జ అనిత సాదిరెడ్డిపల్లి 2003-2004 నాజ బ్యాచ్ మిత్రులు, వారి కుటుంబానికి అండగా నిలిచారు. తధానంతరం బుజ్జ అనిత మాట్లాడుతూ ఆపదలో ఉన్న నాకు అండగా నిలిచిన నా పదవ తరగతి 2024 బ్యాచ్ మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# కొండాపూర్ పీఐఓ తీరు పై కలెక్టరేట్‌లో ఫిర్యాదు

- సానుకూలంగా స్పందించిన కలెక్టర్..
- త్వరిత విచారణకి ఆదేశం..

కామారెడ్డి, మార్చ్ 02 ( తెలంగాణ పత్రిక పట్టణ ప్రతినిధి )

ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసం తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం - 2005 క్షేత్రస్థాయిలో అధికారుల వింత పోకడల వల్ల సామాన్యులకు భారంగా మారుతోంది. రాజంపేట మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన పనుల వివరాలు కోరినందుకు, అక్కడి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఏకంగా వేల రూపాయలు డిమాండ్ చేయడం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**వివాదం గూర్చి పూర్తి విశ్లేషణ చేయగా**

కామారెడ్డికి చెందిన సామాజిక కార్యకర్త ఐలేని రాజు కొండాపూర్ పంచాయతీలో జరిగిన 30 వర్క్ కోడ్‌లకు సంబంధించిన వివరాలను ఆర్టీఐ కింద కోరారు. అయితే, ఆ సమాచారం ఇచ్చేందుకు పీఐఓ ఏకంగా 42,520 రూపాయలు చెల్లించాలని తెల్ల పేపర్ పైన గ్రామ పంచాయతీ స్టాంప్ లేఖ సంఖ్య లేకుండా నోటీసు ఇచ్చారు. ఒక సామాన్యుడు సమాచారం కోరితే ఇంత భారీ మొత్తంలో ఫీజు అడగడం వెనుక ఉద్దేశం సమాచారాన్ని దాచడమేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**బెదిరింపులు.. కలెక్టర్ దిగ్భ్రాంతి..**

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బాధితుడు రాజు కలెక్టర్‌కు విన్నవించుకుంటూ తన గోడు వెళ్లబోసుకున్నారు. కేవలం భారీ ఫీజు అడగడమే కాకుండా, గత మూడు రోజులుగా గుర్తుతెలియని వ్యక్తుల నుండి తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పు లేదని వివరించారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్.. ఒక పంచాయతీ సమాచారానికి 42 వేల రూపాయలు అడగడంపై తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వెంటనే ఈ అంశంపై విచారణ జరిపి, సమస్యను పరిష్కరించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు.

**వ్యవస్థలో లోపం ఎక్కడ?**

ఈ ఘటన కొన్ని కీలక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఆర్టీఐ నిబంధనల ప్రకారం జిరాక్స్ కాపీలకు నిర్ణీత ధర మాత్రమే వసూలు చేయాలి. 42 వేల రూపాయలంటే ఎన్ని వేల పేజీల సమాచారం ఉందో అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది కానీ అలాంటి సమాచారం ఇవ్వకుండా కేవలం డబ్బులు కట్టండి సమాచారం ఇస్తాను అనడం పూర్తి నిబంధనలు పక్కన పెట్టడమే అని వాపోయారు. ఇక ఆర్ టి ఐ కార్యకర్తలకి పూర్తిగా రక్షణ కరవు అయింది అని ఈ సంఘటన నిలుస్తుంది అవినీతిని ప్రశ్నించే వ్యక్తులకు బెదిరింపులు రావడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు లాంటిది అని సామజిక కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేసారు.పోలీసు వ్యవస్థ ఇలాంటి విషయాల్లో త్వరితగతిన స్పందించాల్సిన అవసరం ఉంది. అని అలాగే భాద్యులపై చట్టపరమైన తోసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**పారదర్శకతకు సవాల్..**

“ప్రభుత్వ ధనం ఎలా ఖర్చవుతుందో తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉంది“ అని ఐలేని రాజు చేసిన వ్యాఖ్యలు అధికారుల బాధ్యతారాహిత్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. అధికారులు సమాచారాన్ని ఇవ్వకుండా అడ్డుకోవడం లేదా సాకులు చెప్పడం వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుంది. కలెక్టర్ జోక్యంతోనైనా కొండాపూర్ పంచాయతీ వ్యవహారంలో పారదర్శకత వస్తుందని, బాధితుడికి రక్షణ లభిస్తుందని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.

# నూతన జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు, ఎన్‌జీఓ నాయకులు

- బీసీ సంక్షేమ నిధులు విడుదల చేయాలని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 02 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతిమా సింగ్ ను జర్నలిస్టులు మరియు కేశవ్ అసోసియేషన్ ఎన్‌జీఓ అధ్యక్షులు నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి మెమంటో,పూల గుచ్చంతో సత్కరించారు. మెదక్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన రాహుల్ రాజ్ బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను రాష్ట్ర బీసీ సంఘం సెక్రెటరీ , కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్‌జీఓ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు శివ గౌడ్, గడ్డం ప్రశాంత్ కుమార్ కలెక్టర్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిధులను త్వరితగతిన విడుదల చేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున గత 20 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఎన్‌జీఓలకు



ప్రభుత్వ సహాయం అందించడంతో పాటు జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# ప్రజా సమస్యల పై అధికారులు తక్షణమే స్పందించాలి





- ప్రజావాణి వినతుల వెల్లువ
- మండల స్థాయిలో ప్రజావాణి యధాతథం.
- వివిధ సమస్యలపై 74 దరఖాస్తులు స్వీకరణ
- అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలి ,
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 02 మార్చి

ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని, మండల స్థాయిలో ప్రజావాణి యధాతధంగా కొనసాగుతుందని, శాఖల వారీగా పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి, అనంతరం అధికారులతో శాఖల వారీగా పనితీరుపై సమీక్షించారు. ముందుగా ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు తమ సమస్యలను కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని ప్రతి సోమవారం ప్రజల సమస్యలపై ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని మండల స్థాయిలో ప్రజావాణి యధాతధంగా కొనసాగుతుందని ప్రజలు అందించిన దరఖాస్తులపై క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు పరిష్కార దిశగా కృషి చేయాలని ఆదేశించారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, వివిధ అంశాలపై ప్రజలునుడి 74 దరఖాస్తుల సమర్పించారని తెలిపారు. ప్రజలు అందించిన దరఖాస్తుల పై అర్హత మేరకు పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో శాఖల వారీగా అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరు పై చర్చించారు. చిత్తశుద్ధితో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు. ప్రత్యేక చొరవ చూపాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏఓ యూనస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో ప్రజావాణికి 113 దరఖాస్తులు



కామారెడ్డి, మార్చి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో వీణ, జడ్పీ సీఈఓ చందర్ లతో కలసి అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్ , ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటి పై అర్జీలు స్వీకరించడం జరిగిందని అన్నారు. సంబంధిత అధికారులు అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

## ఫరీద్ పేట్ ఘటన పై కామారెడ్డి కలెక్టర్, ఎస్పీకి

- జాతీయ ఎస్సీ కమిషన్ నోటీసులు

కామారెడ్డి, మార్చ్ 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో ఎస్సీ వార్డు సభ్యురాలు డి. ప్రత్యూషపై జరిగిన బెదిరింపుల, అసభ్య పదజాలం ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌కు అధికారిక నోటీసులు జారీ చేస్తూ 15 రోజుల్లో పూర్తి స్థాయి చర్యల నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలపై వెంటనే విచారణ జరిపి ఎఫ్ ఐ ఆర్నమోదు జరిగిందా? ఎవరెవరిపై కేసులు నమోదు చేశారు? ఎస్సీ / ఎస్టి వర్తింపజేశారా? అరెస్టులు జరిగాయా? బాధితురాలికి చట్టపరమైన రక్షణ కల్పించారా? నష్టపరిహారం చెల్లించారా? అన్న వివరాలను స్పష్టంగా నివేదించాలని ఆదేశించింది. సమయానికి స్పందించకపోతే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ప్రకారం కమిషన్ సివిల్ కోర్ట్ అధికారాలను వినియోగించి సమన్లు జారీ చేసే అవకాశం ఉన్నట్లు నోటీసులో స్పష్టం చేసింది. గ్రామస్థాయి ప్రజాప్రతినిధిపై బెదిరింపులు, అసభ్య పదజాలం సామాజిక అవమానాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఈ నోటీసు ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా యంత్రాంగం ఈ వ్యవహారాన్ని అత్యంత కఠినంగా తీసుకొని చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామం జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

## రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికిన షబ్బీర్ అలీ



కామారెడ్డి ,మార్చ్ 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లా అనంతగిరి లో జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశం టీపీసీసీ పిఎసిసమావేశంలో పాల్గొనడానికి వచ్చిన లోకసభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ ని కలిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఘన స్వాగతం పలికారు.

## మార్చ్ 4 నుండి రాజధానిలో సీఎం కప్ క్రీడల పోటీలు

కామారెడ్డి , మార్చ్2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థహైదరాబాద్ వారి ఆదేశాల మేరకు , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అనుమతితో రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి కప్2025 (2వ ఎడిషన్) క్రీడలు 2026 మార్చి 4 నుండి 6 వరకు హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలోలో ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా పారా గేమ్స్ కింద క్రింది క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయి: అథ్లెటిక్స్ సిట్టింగ్ వాలీబాల్, బ్యాడ్మింటన్, వీల్‌చైర్ బాస్కెట్‌బాల్, వీల్‌చైర్ క్రికెట్, స్టాండింగ్ క్రికెట్ & సైక్లింగ్, పారా గేమ్స్‌కు సంబంధించి కామారెడ్డి జిల్లాకు చెందిన క్రీడాకారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు నేరుగా గచ్చిబౌలిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించవచ్చని తెలియజేయడమైనది. నిర్వహణ బాధ్యతలు వహించే అధికారులు / కోచ్‌లు: కె. రాజ్‌వీర్, అడ్మినిస్ట్రేటర్, కెవిబిఆర్ ఇండోర్ స్టేడియం, యూసుఫ్‌గూడ 9948587555 ఎం. లోకేష్ రాజ్, బాక్సింగ్ కోచ్ 8106520279 కె. ప్రశాంత్, బాస్కెట్‌బాల్ కోచ్ 9949271564 కె. రామకృష్ణ, కనోయింగ్ & కయాకింగ్ కోచ్ 8297611617 పారా క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటాలని జిల్లా యువజన , క్రీడాశాఖ సూచించింది.

## సుహాసిని కుటుంబానికి ఆర్థిక సహాయం

– 53 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన బాల్యమిత్రులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మార్చి 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2000–2001 బ్యాచ్ క్లాస్ మెంట్ బైరబోయిన సుహాసిని మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న భైర బోయిన సుహాసిని స్నేహితులు, వారి కుటుంబాన్ని పరామర్శించి, మనో ధైర్యం ఇచ్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రధాన అనంతరం క్లాస్ మెంట్ అందరం అండగా ఉంటామని భరోసా ఇచ్చి, తమ తోటి స్నేహితురాలు సుహాసినికి 53,వేల ఒక100 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి. సులేమాన్, గుండెబోయిన మల్లేష్, బట్టు సురేందర్, మేరుగు మధుకర్, చిక్కుల నరేష్, మండల మల్లేష్, ఎస్కే చాంద్ పాషా, హెచ్ శివ, పాపాని శ్రీను, రాజేష్, సురేందర్, ఎస్కే సాయిని బేగం, వడ్లకొండ సునీత, శారద, కవిత, సావిత్రి, జయసుధ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా టిజిఆర్ఎస్ఏ సంఘం తరపున కలెక్టర్ కి సన్మానమ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 02 మార్చి

మెదక్ జిల్లా టిజిఆర్ఎస్ఏ సంఘం అధ్యక్షులు మహేష్ తరపున కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి ప్రతిమ సింగ్ గారిని కలసి సన్మానించడం జరిగింది. అనంతరం జిల్లాలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లను ప్రభుత్వం తొలగించకుండా తగిన చర్యలు తీసుకోగలరని సంఘం తరపున వినతి పత్రం సమర్పించారు. జి పీ ఓలకు సంబంధించి తెలంగాణ ఇంక్రిమెంట్ ని అమలు చేయు విషయమై నియోజకవర్గం లో పనిచేస్తున్న జిపిఓ లను ట్రాన్స్ఫర్స్ చేయు విషయమై వినతి పత్రం ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇట్టి విషయాల గురించి కలెక్టర్ పరిశీలించి త్వరలోనే సమస్యను పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు.

## ఏరియాలోని ఎన్‌సి డబ్ల్యూ ఏఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు అందజేసిన ఏరియా జనరల్ మేనేజర్.



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 2

సోమవారం కొత్తగూడెం ఏరియాలోని ఎంసిడబ్ల్యూఏ ఉద్యోగులకు 01.03. 2026 నాటికి అర్హత కలిగిన వారికి కేడర్ స్కీమ్/ టైం రేటెడ్ ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం 21 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారు వారిని సోమవారం జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి/సెప్టెంబర్ నెలలో కేడర్ స్కీం ప్రమోషన్లు అందజేస్తామని అందులో భాగంగా సోమవారం అర్హత కలిగిన ఉద్యోగులకు ఉత్తర్వులు అందిస్తున్నమని, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధుల యందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, వారికి కేటాయించిన విధులను రక్షణతో చేసి కంపెనీ పురోభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఈరోజు ఉత్తర్వులు అందుకునే ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎజిఎం(ఫైనాన్స్) ఈ. భీభాత్స, ఎజిఎం (పర్సనల్) జి.వి.మోహన్‌రావు ఇతర విభాగాల అధిపతులు, ఆఫీస్ సిబ్బంది, ఉత్తర్వులు తీసుకొనుటకు వచ్చిన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేదల ఇండ్లు కులుస్తూ పాపం మూట కట్టు కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

– కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కామారెడ్డి, మార్చ్ 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బాన్సువాడ లో ఇటీవల జరిగిన సంఘటనలో అక్రమంగా కేసులకు గురై జైలు పాలైన అమాయకుల కుటుంబ సభ్యులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ కుమార్ సోమవారం కామారెడ్డిలో స్వయంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల పరిస్థితిని తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. "మీకు మేము ఉన్నాం... ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ధైర్యంగా ఉండాలి" అంటూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ పేరుతో ఇకపై పేదల ఇండ్లు మీరు కూలిస్తే అదే ప్రాంతంలోని పెద్దల ఇండ్లను బుల్డోజర్లతో కూల్చి వేస్తాం శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైతే కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి ఒవైసీ అక్రమంగా నిర్మించిన ఫాతిమా కాలేజీ కూల్చడానికి పరీక్షలు అడ్డు వస్తే ఖమ్మంలో ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల భవిష్యత్తు గుర్తుకురాలేదా? పేదలకు ఒక న్యాయం ఒవైసీ కాలేజీకి మరో న్యాయమా? ఒవైసీ కళ్లల్లో ఆనందం కోసమే బాన్సువాడలో హిందువులను జైల్లో వేస్తారా? హిందూ దేవాలయాలపై దాడులు చేస్తూ అమాయకులను వేధిస్తున్నారా? హిందువులారా ఇంకెన్నాళ్లు కాంగ్రెస్, మజ్లిస్ అరాచకాలను భరిద్దాం? హిందువులంతా ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుదాం రండి బీజేపీ కార్యకర్తల ఓపికను చేతగానితనంగా భావిస్తే గుణపాఠం తప్పదు రాహుల్ గాంధీ... శిక్షణా తరగతులకు కాదు...బాధిత ప్రాంతాల్లో పర్యటించండి రాహుల్ గాంధీ రాష్ట్రానికి వచ్చేది మూటల కోసమే మూసీ పరిధిలో పేదల ఇండ్లను కూల్చి పెద్దలతో బేరాలాడుతున్నారు గాంధీ విగ్రహం పేరుతో పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గం గాంధీ ఆత్మ క్షోభిస్తోంది గుజరాత్ లో సర్దార్ పటేల్ విగ్రహం నిర్మించి మోదీ ప్రభుత్వం ప్రజల మనసులను దోచుకుంది, రాష్ట్రంలో గాంధీ విగ్రహం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఉసురు తీస్తోంది, అమెరికాతో ట్రేడ్ డీల్ వల్ల ఏ దేశంతో యుద్ధం వస్తుందో రాహుల్ సమాధానం చెప్పాలి, కాంగ్రెస్ లోనే అంతర్యుద్ధం మొదలైన సంగతి రాహుల్ గుర్తుంచుకోవాలి, కాంగ్రెస్ తో జరిగిన యుద్ధంలో ప్రజలు దేశవ్యాప్తంగా ఆ పార్టీని బొంద పెట్టారు, మూడు రాష్ట్రాలకే కాంగ్రెస్ ను పరిమితం చేశారు, బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు బయట కూడా తిరగలేరు, కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బాన్సువాడ బాధిత కుటుంబాలను పరామర్శించిన బండి సంజయ్, "మీరు బఫర్ జోన్లు, ఎఫ్ టీఎల్ పేరుతో ఇకపై పేదల ఇండ్లను కూల్చాలనుకుంటే అదే ప్లేస్ లో కట్టిన పెద్దల ఇండ్లను, కాంగ్రెస్ నేతల ఇండ్లను కూల్చేసేందుకు బీజేపీ కార్యకర్తలు బుల్డోజర్లతో వస్తారు. తాడోపేడో తేల్చుకుంటారు. ఒకవేళ శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైతే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. "పరీక్షలున్నాయనే సాకుతో చెరువును ఆక్రమించి ఒవైసీ కుటుంబం నిర్మించిన ఫాతిమా కాలేజీని టచ్ కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఖమ్మంలో ఇండ్లను నిర్మించుకుని బతుకుతున్న కుటుంబాల్లో టెన్త్, ఇంటర్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు బతిమిలాడినా వినకుండా వాటిని ఎందుకు కూల్చివేశారు? ఫాతిమా కాలేజీకి ఒక న్యాయం? పేదలకు మరో న్యాయమా?" అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా హిందువులపై, హిందూ దేవాలయాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేయిస్తూ అరాచకాలకు పాల్పడుతోందన్నారు. ఒవైసీ కళ్లల్లో ఆనందం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలు చేస్తోందన్నారు. "హిందువులారాఇంకెన్నాళ్లు కాంగ్రెస్ అరాచకాలను భరిద్దాం? ఇంకెన్నాళ్లు బిచ్చపు బతుకులు బతుకుదాం. రాజకీయాలను, పార్టీలను పక్కనపెట్టి కాషాయ జెండా పట్టి ఏకమై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలకు గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కండి"అని పిలుపునిచ్చారు. తాను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అయినప్పటికీ ఒక హిందువుగా మాట్లాడుతున్నానని చెప్పారు.

మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే

ఇయాళ రాహుల్ గాంధీ శిక్షణా తరగతుల పేరుతో హైదరాబాద్ కు వచ్చారు. వాస్తవానికి అదే శిక్షణా తరగతుల వేదికపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "రాహుల్ గాంధీకి రూ.వెయ్యి కోట్లు వసూలు చేసి ఇస్తాం"అని అన్నారు. రాహుల్ గాంధీ ఇక్కడికి వచ్చి ఆ మూటల కోసమా? లేక శిక్షణా తరగతుల కోసమా? స్పష్టం చేయాలి. రాహుల్ గాంధీని కోరుతున్నాహైదరాబాద్ కు వచ్చారు కాబట్టి దయచేసి మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న ప్రాంతాలకు వెళ్లాలని కోరుతున్నా. అట్లాగే ఖమ్మంలో భూదాన్ భూముల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిన ప్రాంతానికి వెళ్లాలని కోరుతున్నా. అట్లాగే హిందూ దేవాలయాలపై దాడులు జరిగిన బంజారాహిల్స్ పెద్దమ్మ తల్లి, సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయాలను సందర్శించాలని కోరుతున్నా. అట్లాగే బాన్సువాడలో అన్యాయంగా, అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో వేసిన బాధిత కుటుంబాలను పరామర్శించాలని కోరుతున్నా. అమాయకులైన శ్రీనివాస్ లాంటి వాళ్లను దాడులతో సంబంధం లేకుండా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. తెలంగాణలో విద్యాశాఖకు, హోంశాఖకు మంత్రే లేరు. ముఖ్యమంత్రే తన వద్ద పెట్టుకున్నారు. మరి వాస్తవ సమాచారం అందుతుందా? లేదా? మజ్లిస్ పార్టీ మెప్పు పొందడానికి, మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామనే అహంకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒవైసీకి తొత్తుగా మారారు. హైదరాబాద్ లో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని సర్వేలు తేల్చడంతో జీహెచ్ఎంసీ ఎన్నికలను వాయిదా వేశారు. బాన్సువాడలో జరిగిందేమిటి? ఎవరు ఎవరి ప్లేస్ లోకి వచ్చి దాడులు చేశారనే విషయంపై వాస్తవ సమాచారం తెలుసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది పోయి... ఒవైసీ కళ్లల్లో ఆనందం చూడటానికి హిందువులపై అనేక అక్రమ కేసులు బనాయించి అన్యాయంగా అరెస్ట్ చేసి జైల్లో వేయడం దుర్మార్గం. చాలా మంది కూలీనాలీ చేసుకునే యువకులు పోలీసుల వేధింపులకు తాళలేక ఇళ్లను వదిలి పారిపోయారు. ఆరోగ్యం బాగాలేకపోయినా, మాటలు వినబడకపోయినా వీడియోలో కన్పించారనే ఒకే ఒక్క కారణంతో అమాయకుడైన శ్రీనివాస్ ను అన్యాయంగా పట్టుకుపోయి జైల్లో వేయడం సిగ్గుచేటు. హిందూ సమాజానికి విజప్తి చేస్తున్నా. మీరంతా జాగ్రుతం కావాల్సిన సమయం ఆసన్నమైంది. హిందువులంతా రోడ్లపైకి వచ్చి కాంగ్రెస్, ఎంఐఎంలకు బుద్ధి చెబుదామా? లేక వాళ్ల ముందు బిచ్చపు బతుకులు బతుకుదామా? ఆలోచించండి. బొట్టు పెట్టుకుని దేవుడిని మొక్కేవాడు మాత్రమే హిందువు కాదు. ఏ దేవుడి కరుణా కటాక్షాలతో బతుకుతున్నామోఅదే దేవుడి ఆలయాలపై, విగ్రహాలపై దాడులు చేస్తున్నా స్పందించకపోవడం, అడ్డుకోని వాళ్లు హిందువులు ఎట్లా అవుతారు? పెద్దమ్మ గుడిపై దాడులు చేస్తే అడ్డుకుంటే లాఠీఛార్జ్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. బాన్సువాడలో అమాయకులను అరెస్ట్ చేసి జైల్లో వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో అనేక దేవాలయాలను ధ్వంసం చేశారు. ఇంత ఘోరమా? ఇంత అరాచకమా? అయినా ఇంకెంత కాలం భరిద్దాం? నేను ఇతర మతాల జోలికి వెళ్లను. హిందువుగా మాట్లాడుతున్నా. హిందువులపైన, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడుల గురించి మాట్లాడుతున్నా. నేను హోంశాఖ సహాయ మంత్రినైనా సరే హిందువుగానే మాట్లాడుతున్నా. కాంగ్రెస్ ప్రభుత్వ హిందూ వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. రాజకీయాలకు అతీతంగా కాషాయ జెండాను పట్టుకుని ఐక్యంగా హిందూ వ్యతిరేక విధానాలపై పోరాడదాం రండి. లేనిపక్షంలో చరిత్ర హీనులుగా మిగిలిపోతాం. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపట్ల దారుణంగా వ్యవహరిస్తోంది. నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలందరికీ 4 కోట్లు ఇండ్లు కట్టి పోటీపడుతుంటేరేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం పేదల ఇండ్లను కూల్చడంలో పోటీ పడుతోంది. బఫర్ జోన్లు, ఎఫ్ టీఎల్ పేరుతో పేదల ఇండ్లను కూలుస్తూపెద్దల ఇండ్లు కట్టినా వాళ్లతో బేరసారాలకు దిగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ చేస్తున్నాబఫర్ జోన్లో, ఎఫ్ టీఎల్ పరిధిలో ఉన్న ఎంత మంది పేదల ఇండ్లు కూల్చారు? ఎంత మంది పెద్దల, రాజకీయ పార్టీ నేతల ఇండ్లను కూల్చారో చెప్పండి. మూసీ పరిధిలో రూ.5 వేల కోట్లతో గాంధీ విగ్రహం పెడతామని చెబుతూ పేదల ఇండ్లను కూలుస్తుంటే ఆ మహాత్మాగాంధీ ఆత్మ ఘోషిస్తోంది. మోదీ ప్రభుత్వం గుజరాత్ లో అతి భారీస్థాయిలో సర్దార్ పటేల్ విగ్రహాన్ని కట్టి ప్రపంచ ప్రజల మనసును దోచుకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం గాంధీ విగ్రహం పేరుతో పేదల ఉసురు తీసుకుంటోంది. ఖమ్మంలో పేదలు నిర్మించుకున్న వందల కుటుంబాలను అన్యాయంగా కూల్చేశారు. ఆ ఇండ్లలో టెన్త్, ఇంటర్ పరీక్షలకు ప్రిపేరవుతున్న విద్యార్థులపై కూడా కనికరం చూపకుండా దుర్మార్గంగా ఇండ్లను కూల్చివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం... హైదరాబాద్ లోని ఒవైసీ అక్రమంగా నిర్మించిన ఫాతిమా కాలేజీని కూల్చేయాలని మేం డిమాండ్ చేస్తే... ఆ విద్యార్థులకు పరీక్షలున్నాయి. వాళ్ల భవిష్యత్తు దెబ్బతింటుందని సాకులు చెప్పి ఆపారు. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఫాతిమా కాలేజీ విద్యార్థులకు మాత్రమే భవిష్యత్తు ఉందా? ఖమ్మంతోపాటు ఇతర ప్రాంతాల్లోని పేద పిల్లలకు భవిష్యత్తు లేదా? ఇష్టానుసారం కూల్చేస్తారా? పేదల ఇండ్లను కూలుస్తూ...పెద్దలిచ్చే పైసలతో జల్సాలు చేయడమే కాంగ్రెస్ నేతల పనా? రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తుందా? పేదలు రాత్రి పూట పడుకుంటే బుల్డోజర్లు కన్పిస్తున్నాయి. ఎప్పుడు ఇల్లు కూలుస్తారోననే భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. నేను ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా మీరు బఫర్ జోన్లు, ఎఫ్ టీఎల్ పేరుతో ఇకపై పేదల ఇండ్లను కూల్చాలనుకుంటే అదే ప్లేస్ లో కట్టిన పెద్దల ఇండ్లను, కాంగ్రెస్ నేతల ఇండ్లను కూల్చేసేందుకు బుల్డోజర్లతో వస్తాం. తాడోపేడో తేల్చుకుంటాం. శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైతే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. రాష్ట్ర ప్రజలంతా ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి మాట్లాడుతుంటేఆ హామీలను గాలికొదిలేసి ఏఐసీసీ పెద్దలకు మూటలు అప్పగించడంపైనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రజల దృష్టిని దారి మళ్లించేందుకు కేసీఆర్ కుటుంబంపై విచారణ, పేదల ఇండ్ల కూల్చివేత పేరుతో డ్రామాలాడుతున్నారు. 6 గ్యారంటీలపై బీజేపీ నిలదీస్తుంటేకామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడలు పేరుతో భయభ్రంతులకు గురి చేయాలనుకుంటోంది. బీజేపీ కార్యకర్తల ఓపికను చేతగాని తనంగా భావిస్తే కాంగ్రెస్ కే నష్టం. కామారెడ్డిలో బీజేపీ కార్యకర్తలు ఏ విధంగా గుణపాఠం చెప్పారో రాష్ట్ర ప్రభుత్వానికి అంతకు మించి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం. కేంద్రంతోపాటు 20 రాష్ట్రాల్లో మేం అధికారంలో ఉన్నాం. మేం తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు ఇండ్ల నుండి బయటకు కూడా రాలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ అరాచకాలను ఎదుర్కొని ఎందాకైనా పోరాడేందుకు బీజేపీ నేతలు సిద్ధంగా ఉన్నారు. అమెరికాతో ట్రేడ్ డీల్ చేసుకుంటే ఏ దేశంతో యుద్ధం భారత్ కు యుద్ధం వస్తుందో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. పిచ్చి కూతలు కూస్తున్న రాహుల్ గాంధీకాంగ్రెస్ తోనే ప్రజలు యుద్ధం చేస్తున్న విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్ ను దేశవ్యాప్తంగా బొంద పెట్టారు. మూడు రాష్ట్రాలకే పరిమితం చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి కరీంనగర్ లోనూ కాంగ్రెస్ ను ఖతం చేసి మేయర్ సీటును బీజేపీ కైవసం చేసుకుందని తెలుసుకుని మాట్లాడాలి అన్నారు.

# శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

**– జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 2



శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు.దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా సోమవారం ఐడీఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని అన్నారు. దుద్దిళ్ల శ్రీపాదరావు 02 మార్చి 1935న జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధన్వాడ గ్రామంలో జన్మించారు. స్వగ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి, మంథనిలో ఉన్నత విద్యను అభ్యసించారు. అనంతరం హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్, బి.ఎస్‌సి., ఆర్ట్స్ లా విద్యలను అభ్యసించారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడైన ఆయన ధన్వాడ గ్రామ సర్పంచ్‌గా పలు మార్లు సేవలందించారు. 1980లలో మరియు 1990ల ప్రారంభంలో మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారు.స్పీకర్‌గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారు. సభ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు.గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని, సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయని కలెక్టర్ తెలిపారు 1999 ఏప్రిల్ 13న కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామ సమీపంలో జరిగిన ప్రమాదంలో ఆయన దుర్మరణం చెందారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కలెక్టర్ అంకిత్ తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతిరోజూ అందుబాటులో పోలీస్ శాఖ

**– జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 02 మార్చి



జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారికి నేరుగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కార చర్యలు తీసుకునేలా సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి, వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని ప్రజలను కోరారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ గారి 61వ జన్మదిన వేడుకలు





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 02 మార్చి

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ సందేపోగు మహేందర్ గారి 61వ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సేవా ప్రస్థానంలో నిజాయితీ, క్రమశిక్షణ, మానవీయ విలువలతో విధులు నిర్వహిస్తూ శాఖలో మంచి పేరు సంపాదించుకున్న అధికారిగా ఆయనను పలువురు అభినందించారు. జోగులాంబ గద్వాల్ జిల్లా ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడు గ్రామానికి చెందిన మహేందర్ గారు 02-03-1965 న జన్మించారు. మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసి, ఉస్మానియా యూనివర్సిటీలో 19871989 మధ్య ఎంఏ హిస్టరీ పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచే ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొని పలు సర్టిఫికెట్లు పొందారు. 1989 జనవరి 16న ఎస్సైగా పోలీస్ శాఖలో అడుగుపెట్టి, అనంతపూర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ పూర్తి చేశారు. అనంతరం కరీంనగర్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా విధులు నిర్వహించారు. 2005 ఆగస్టు 4న సీఐగా ప్రమోషన్ పొంది కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో సమర్థవంతంగా పనిచేశారు. 2014 జూలై 21న డీఎస్పీ/ఏసిపిగా పదోన్నతి పొంది, మామునూర్ ఏసిపిగా, సీఐడి కరీంనగర్ డీఎస్పీగా, హుస్నాబాద్ ఏసిపిగా దీర్ఘకాలంగా సేవలందించారు. హుస్నాబాద్ డివిజన్‌లో ప్రజల మన్ననలు పొందిన అధికారిగా గుర్తింపు పొందారు. 2021 ఏప్రిల్ 21న అదనపు ఎస్పీ/అడిషనల్ డీసీపీగా ప్రమోషన్ పొంది, సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్‌లో అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా విజయవంతంగా విధులు నిర్వహించారు. 2023 ఆగస్టు 2న మెదక్ జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. సుదీర్ఘ సేవలో భాగంగా 2010లో సేవా పథకం, 2018లో ఉత్తమ సేవా అవార్డు, 2025 జూన్ 1న మహోన్నత సేవ పథకం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వరించాయి. అంతేకాకుండా తన సేవా కాలంలో సుమారు 100కి పైగా రివార్డులు, అవార్డులు అందుకున్నారు. విధి నిర్వహణలో సౌమ్యత, నీతి నిజాయితీలు, మానవీయ దృక్పథంతో పనిచేస్తూ డిపార్ట్‌మెంట్‌లో నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న మహేందర్ గారి సేవలు ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఇంటర్ విద్యార్థి ల ప్రాణాలు తీసిన ఎస్ పి ఆర్ స్కూల్ ను సిజ్ చేయాలి

**– ఎస్ఎఫ్ఐ నల్లగోండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

నల్గొండ బ్యూరో//మార్చ్ 2:(తెలంగాణ పత్రిక):-



నల్లగొండ. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు రాయడానికి వస్తున్న ఇద్దరు విద్యార్థుల ఎస్పీఆర్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి బలి కావడం బాధాకరం. తక్షణమే నల్గొండ పట్టణంలోని ఎస్పిఆర్ స్కూల్ ను సీజ్ చేసి మరణించిన విద్యార్థులకు ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా ప్రమాణాలు తుంగలో తొక్కి విద్యార్థుల మానసికతను దెబ్బతీయడం తీయడమే గాక ఈరోజు ఇంటర్ విద్యార్థుల ప్రాణాలు తీసేదాకా రావడం దూరదృష్టకరం అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మరణించిన విద్యార్థుల కుటుంబాలకు 50లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఎస్పిఆర్ స్కూల్ యాజమాన్యం ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు తగిన పారితోషికం ఒకొక్క విద్యార్థికి 30లక్షల చోప్పున నష్టపరిహారం అందించే విధంగా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా లో ఇటీవల కాలంలో స్కూల్ బస్సు ప్రమాదాలలో విద్యార్థులు మరణిస్తా ఉంటే ఏపాటు నిర్లక్ష్యంగా వ్యవహరించ కుండా వుండాల్సిన బస్సు డ్రైవర్ ల నిర్లక్ష్యాన్నికి పిల్లల ప్రాణాలు గాలిలో కలుస్తున్న పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఇప్పటికైనా ఎస్పీ ఆర్ స్కూల్ ను సీజ్ చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# మెదక్ జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెల్పిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం పద్మాదేవేందర్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 02



మెదక్ జిల్లా ప్రజలకు మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.రంగుల పండుగ హోలీ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు ఆనందాన్ని నింపాలని ఐక్యతను పెంపొందించాలని ఆకాంక్షించారు. హోలీ పండుగను ఆనందంగా సురక్షితం గా జరుపుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపు కోవాలన్నారు.

# వివేకానంద బిటాపర్ సైనిక్ విద్యార్థులకు ఘనసన్మానం



కామారెడ్డి, మార్చి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ సైనిక్ ఫలితాలలో వివేకానంద బిటాపర్స్ విద్యార్థుల ప్రభంజనం జాతీయ సైనిక్ పాఠశాలల ప్రవేశ పరీక్ష ఫలితాలలో స్థానిక కామారెడ్డిలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు 26మంది అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో విజయోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాడెంట్ కేసిరెడ్డి గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ అద్భుతమైన ఫలితాలు సాధించుటకు సహకరించిన తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ వస్త్రాల వీర భద్రప్ప మాట్లాడుతూ భవిష్యత్లో కూడా బిటాపర్స్ పాఠశాల ఇలాంటి విజయాలు ఎన్నో సాధిస్తుందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ఫా క్యాంపస్ రెక్టర్ చందుపట్ల శ్రీకాంత్ , కో ఆర్టినేటర్ బిందు , సైనిక్ శిక్షణ ఇంచార్జి సంజీవ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రం సందర్శన

**– గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధి గూడూరులో ఉన్న అంగన్వాడీ కేంద్రం (మంగమ్మ) సెంటర్ 1ను సందర్శించి, అంగన్ వాడీ వసతులను పరిశీలించి, పిల్లలకు అందవలసిన పౌష్టిక ఆహారం, మెనూ ప్రకారం పిల్లలకు సంబంధించిన ఆహార సంబంధిత వస్తువులు ఎటువంటి దుర్వినియోగం కాకుండా, పిల్లలకి టైం ప్రకారం ఆహార పదార్థాలు అందజేయాలని, అంగన్వాడీ టీచర్ జక్కుల మంగమ్మకు సూచించారు. పిల్లలకి వండిన వంట పదార్థాలను పరిశీలించిన, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మలు నాయక్, ఉప సర్పంచ్ చంటి స్వామి, అంగన్ వాడీ సూపర్ వైజర్ కళావతి, ఆయా, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా ఆధ్వర్యంలో ఒక్కరోజు దీక్ష

కామారెడ్డి ,మార్చ్2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పదవి విరమణ పొందిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ తెలంగాణ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని ఇందిరా పార్క్ వద్ద గల ధర్నా చౌక్ లో సోమవారశీ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఒకరోజు దీక్ష చేపట్టారు. సాయంత్రం బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు ఎంపీ డీకే అరుణదీక్ష విరమింప చేశారు.

## డీలర్ కు పురుగుల మందులు అమ్ముకూడదని నోటీసులు జారి



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 2

కథలాపూర్ మండలంలోని రెండు ఎరువుల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి యోగిత తనిఖీ చేయడం జరిగింది పెగ్గర్ల లో మహేశ్ ఫర్టిలైజర్, భూషణ్రావుపేట్ లో శ్రీ వేద ఫెర్టిలైజర్ లో పెస్టిసైడ్ నిలువలను తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా మహేష్ ఫర్టిలైజర్, పిసీలు లేనందున లేనందున మరియు లైసెన్స్ లో కమిట్మెంట్ లేనందున మొత్తం స్టాక్ నిలువలను 15రోజుల వరకు స్టాఫ్ సేల్ ఇవ్వడం జరిగింది అదే విధంగా శ్రీ వేద ఫెర్టిలైజర్ నందు పీసి లు ఉన్నప్పటికీ, అవి లైసెన్స్ లో ఆ మిట్మెంట్ లేనందున స్టాఫ్ సెల్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా స్టాక్ బోర్డ్, ప్రైస్ బోర్డ్, రిజిస్టర్, తప్పనిసరిగా పూర్తి వివరాలతో ఉండాలని హెచ్చరించారు.

## 19వ డివిజన్ ప్రజల గుండెల్లో నిలిచిపోనున్న డాక్టర్ స్వప్న

– 19వ డివిజన్ గర్భిణీలకు ఉచిత డెలివరీ ప్రకటించిన కార్పొరేటర్ డాక్టర్ స్వప్న



కొత్తగూడెం మార్చి 2 (తెలంగాణ పత్రిక )

కొత్తగూడెంలో ప్రముఖ డాక్టర్లుగా డాక్టర్ స్వప్న డాక్టర్ శంకర్ నాయకులు ప్రజలందరికీ సుపరిచితులే సేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి 19వ డివిజన్ నుండి మొట్టమొదటి కార్పోరేటర్గా ఘనవిజయం సాధించి డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ తనదైన శైలిలో దూసుకు వెళ్తున్న కార్పొరేటర్ స్వప్న మరో అడుగు ముందుకు వేసి 19వ డివిజన్ గర్భిణీ స్త్రీలకు ఉచిత డెలివరీ ప్రకటించి తండా డివిజన్ వాసుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కేతావత్ స్వప్న. కొత్తగూడెం విద్యానగర్ మెయిన్ రోడ్డు లో న్యూ లైఫ్ హాస్పిటల్ నందు 19 డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ కేతవత్ స్వప్న భూక్య వెన్నెల అనే చిట్టి రామవరం తండ గ్రామస్తురాలకి ఉచితంగా డెలివరీ చేసినారు. ఈ సందర్భంగా 19వ డివిజన్లో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా డెలివరీ చేయబడుతుందని ఉచితంగా చేసే సేవలను 19వ డివిజన్లో ఉన్న గర్భిణీ స్త్రీలు అందరూ ఉపయోగించుకోవాలని 19వ డివిజన్ కార్పొరేటర్ కేతావత్ స్వప్న శంకర్ నాయక్ ఈ సందర్భంగా తెలియజేసినారు.

## మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు హోళీ శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 2:(తెలంగాణ పత్రిక):–

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో నిత్య వసంతం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. వసంత రుతువుకు నాందీ ప్రస్తావనగా, పచ్చని చిగురుతో కొత్తదనం సంతరించుకొని, వినూత్నంగా పునఃప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హోలీ పండుగ స్వాగతం పలుకుతుందని అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హోలీ రూపంలో స్వాగతం పలికే భారతీయ సంప్రదాయం రమణీయమైనదని తెలిపారు. హోలీ నేపథ్యంలో పల్లెల్లో వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటాపాటలతో, కోలాటాల చప్పుళ్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందని పేర్కొన్నారు. చిన్నాపెద్దా తేడాలేకుండా సింగిడి రంగుల నడుమ కేరింతలతో సాగే హోలీ. మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని అందిస్తుందని తెలిపారు. భేదభావాలను వీడి పరస్పర ప్రేమ, అభిమానాలను చాటుకొంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలి అని అన్నారు.

## ఇంటర్మీడియట్ పరిక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 2

జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ( కేజీబీవీ) పరీక్షా కేంద్రం, తెలంగాణ సామాజిక సంక్షేమ నివాస పాఠశాల (టీ జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్) బాలుర విభాగంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును స్వయంగా పరిశీలించారు. పరీక్షలు నిబంధనల మేరకు, ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా అనే అంశాలను సమగ్రంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల పనితీరు, అభ్యర్థుల హాజరు నమోదు విధానం, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణ, ప్రశ్నపత్రాల రవాణా మరియు భద్రపరచడం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాయేందుకు తగిన డెస్కులు, సరైన లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించబడుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు.సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ గణితశాస్త్రం పేపర్–I ఏ వృక్షశాస్త్రం పేపర్–I రాజకీయ శాస్త్రం పేపర్–I పరీక్షలకు జనరల్ విభాగంలో 8,429 మంది, వృత్తిపర (వొకేషనల్) విభాగంలో 1,860 మంది కలిపి మొత్తం 10,289 మంది అభ్యర్థులకు హాజరు కేటాయించ గా, అందులో



9,786 మంది హాజరై, 503 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఎటువంటి మాల్ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని స్పష్టం చేశారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే క్రమశిక్షణ, అప్రమత్తత పారదర్శకతతో నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తదుపరి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో సంభధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన ఎన్యూమరేటర్లకు ఎగనామం పై కలెక్టర్ కు ఫిర్యాదు

– పని చేయించు కున్నారు.... పై సలియ్యలే...జిల్లా అంతటా ఇదే పరిస్థితి.

వీణవంక ప్రతినిధి, మార్చ్ 2 ( తెలంగాణ పత్రిక).

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వే చేపట్టగా పని చేసిన వారికి అట్టి డబ్బులు రాలేదని బొంతుపల్లి సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్ ప్రజావాణిలో పిర్యాదు చేసారు. పిర్యాదు తరువాత బావు సంపత్, చదువు జితేందర్ రెడ్డి లు మాట్లాడుతూ..2024 చివర్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతీష్టాత్మకంగా కుల, సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య తదితర అంశాలతో కూడిన సమగ్ర సర్వే చేయడం అందరికి విధితమే అన్నారు. అట్టి సర్వే లో భాగంగా వీణవంక మండలంలో మండల స్థాయి అధికారులను సూపర్ వైజర్సుగా, పంచాయతీ కార్యదర్శులు, వీఓ, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులను, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులను ఎన్యుమ రేటర్లుగా, ప్రభుత్వ, ప్రవేట్ వారిని డాటా ఏంట్రీ ఆపరేటర్లుగా మొత్తం 280మందికి పైగా ప్రభుత్వం చేపట్టిన సర్వేలో పని చేసారని జితేందర్ రెడ్డి అన్నారు. సూపర్ వైజర్లకు, ఎన్యూమరే టార్లకు 12500,12000 చొప్పున, డాటా ఏంట్రీ వారికి ఒక ఫామ్ కి ప్రభుత్వం వారికీ 15,ప్రవేట్ వారికి 30 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే. పైన తెలిపిన లెక్కన వీణవంక మండలంలో పనిచేసిన వారికి 20 లక్షల రూపాయలు రావా లిసి ఉందని, ఒక్క డాటా ఏంట్రీ చేసిన 135 మందికి 493200 రూపాయలు రావాలి అని ఇందులో ప్రవేట్ వారే చాలా మంది ఉన్నారని చదువు జితేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి,వారి విధులు నిర్వహిస్తూనే ప్రభుత్వం చేపట్టిన సర్వేలో పని చేసారని గుర్తు



చేసారు. ఇట్టి రూపాయలు కేవలం వీణవంక మండలంకే కాదని జిల్లా అంతటా ఎవరికీ రాలేదని స మాచారం ఉందని వారన్నారు. సర్వే చేసిన వారికీ డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నుండి రాలేదా లేక జిల్లా స్థాయి లో ఆగిపోయావా అనే విషయం పరిశీలన చేసి, జిల్లాలో సర్వేలో పనిచేసిన వారందరికీ వెంటనే డబ్బులు అందేలా చూడాలని బావు సంపత్, చదువు జితేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగిందన్నారు.

## పేదలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాం

– కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, మార్చ్ 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సైబర్ నేరగాళ్ల భారినపడి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న బాధితుల కోసం ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కామారెడ్డి జిల్లా పరిధిలో ఆర్థికంగా వెనుకబడి నా కామారెడ్డి జిల్లా పరిధిలో ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.కామారెడ్డి జిల్లా పరిధిలో సైబర్ నేరాల బారిన పడి ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం, జిల్లా న్యాయ విభాగం సంయుక్తంగా కీలక చర్యలు చేపట్టాయి. ఎస్పీ రాజేష్ చంద్ర , జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్ వీఆర్ఆర్ వరప్రసాద్ సైబర్ క్రైం బాధితులకు ఉచిత ప్రభుత్వ న్యాయ సహాయం అందించాలని నిర్ణయించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బు కోల్పోయిన బాధితులు, ఆ నగదును తిరిగి పొందే ప్రక్రియలో భాగంగా సంబంధిత కోర్టులో పిటిషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది.

**ఆర్థికంగా వెనుకబడిన వారు**

అయితేఆర్థికంగా వెనుకబడిన వారు లేదా ప్రైవేట్ న్యాయవాదులను సంప్రదించే స్థోమత లేని బాధితుల కోసం ప్రభుత్వం తరఫున ఉచితంగా 'లీగల్ ఎయిడ్ అడ్వకేట్' సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. బాధితులు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వ న్యాయవాది ద్వారా కోర్టులో పిటిషన్ దాఖలు చేసి తమ




సొమ్మును తిరిగి పొందే చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయవచ్చు. సైబర్ నేరాల వల్ల నగదు నష్టపోయి, ఆ మొత్తం బ్యాంక్ ఖాతాలలో ఫ్రీజ్ అయి ఉన్న బాధితులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ కోరింది. ఈ ప్రక్రియపై మరిన్ని వివరాల కోసం బాధితులు టోల్ ఫ్రీ నంబర్ 15100 లేదా తమ సమీప పోలీస్ స్టేషన్ను లేదా జిల్లా సైబర్ క్రైం సెల్ను సంప్రదించాలని సూచించారు.

## రాహుల్ గాంధీతో డి సి సి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మర్యాదపూర్వక భేటీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పై పోరాటం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలపరచడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. శిబిరం చివరి రోజు ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, జిల్లాలో పార్టీ పరిస్థితుల పై చర్చించినట్లు సమాచారం. ఈ శిక్షణ శిబిరం ద్వారా జిల్లా అధ్యక్షులు ప్రజలతో మరింత దగ్గరగా పని చేసి, పార్టీని బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.




Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143